

మాగుంట సుబ్బరామి రెడ్డి

నిస్పక్షపాతం..సత్యనిష్ఠ.. అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెరువ
పత్రికలకు ఆవశ్యం

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914




కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు

విజయవాడ సంపుటి : 60 సంచిక : 106 • పేజీలు : 8 • గురువారం 16 జనవరి 2025 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati




## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు
- భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజర్
- టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం

## ఇండియా కూటమిలో లుకలుకలు



- పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి ఒప్పందం
- తరవాత ఎవరిదారి వారిదే అన్న అఖిలేశ్
- అఖిలేశ్ వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్
- అదే తీరులో వ్యాఖ్యానించిన ఎన్సీపి నేత శరద్ పవార్

## కేరళ విపత్తు..

కేరళ విపత్తులపై సర్కార్ కీలక నిర్ణయం



**కేరళ,జనవరి 15 :** కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ మిగతా 7లో

- నౌకాదళంకు అత్యాధునిక ఆస్త్రాల జోడింపు
- వీటి రాకతో మరింత పటిష్ఠం కానున్న నౌకదళ బలం
- ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలి
- దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి
- దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు
- తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం..
- సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నాం..
- రూ.1.25 లక్షల కోట్లు దాటిన దేశ రక్షణ ఉత్పత్తుల విలువ



# నౌకాదళం బలోపేతానికి మరో అడుగు

- యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**ముంబయి,జనవరి 15 :** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్ షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ మిగతా 7లో

## బాబుకు సుప్రీంలో ఊరట

- గత ప్రభుత్వ..బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత
- పిటిషన్ కొట్టేసిన బేలా ఎం.త్రివేది ధర్మాసనం
- ఇప్పటికే ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారన్న.. ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ
- ఛార్జ్‌షీట్ వేసినందున జోక్యం అవసరం లేదన్న ధర్మాసనం
- విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సూచన



**న్యూఢిల్లీ,జనవరి 15 :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన మిగతా 7లో

## మటన్,చికెన్ ధరలకు రెక్కలు..!



- మందు, ముక్క వైపు జనం పరుగులు
- రేట్లు ఘోరంగా పెరిగాయని ప్రజలు ఆవేదన
- చికెన్,మటన్ షాపుల వద్ద నాన్‌వెజ్ ప్రియులు క్యూ
- పలుచోట్ల చికెన్,మటన్ షాపుల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు

## సత్యసాయి జిల్లాలో అమానుషం



- మహిళ జుట్టు కత్తిరించి, వివస్త్రను చేసి..
- ప్రేమజంటకు సహకరించిందన్న అనుమానంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డ పలువురు
- బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు

**అమరావతి, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** శ్రీసత్య సాయి జిల్లాలో మహిళ పట్ల పలువురు అమానుషంగా ప్రవర్తించారు. మహిళజుట్టు కత్తిరించి, వివస్త్రను చేసి దాడికి పాల్పడ్డారు. ప్రేమజంటకు సహకరించిందన్న మిగతా 7లో

## తప్పుడు వ్యాఖ్యలు మానుకోండి



- మోహన్ భగవత్ వ్యాఖ్యలు తప్పుబట్టిన రాహుల్
- మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి..

## ఎపిని భయపెడుతున్న బంగాళాఖాతం..

- ఇంకా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- దీని ప్రభావంతో ఎపిలో వర్షాలు కురిసే అవకాశం
- రాయల సీమలో తేలికపాటి వర్షాలకు ఛాన్స్..
- పలు సూచనలు జారీచేసిన వాతావరణ కేంద్రం



**అమరావతి, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతా వరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉపరితల మిగతా 7లో



## ఎపిలో కాంగ్రెస్ బలపడాలి

- ఎపి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు
- ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా..
- ఇందిరాభవన్‌లో వైఎస్ పాదయాత్ర ఫోటోలు
- ఎంతగానో ఆకట్టుకున్నాయని షర్మిల పోస్ట్

**అమరావతి,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ మిగతా 7లో




ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# తగ్గుతున్న నిరుద్యోగ అవకాశాలు



స్టీఫెన్ హాకింగ్ నుంచి ఎలాన్ మస్క్ వరకూ ప్రపంచ అగ్ర మేధావులు కొందరు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధస్సు) గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దానివల్ల మానవజాతి మనుగడకే ముప్పు రావచ్చన్నారు. అయితే మొదట్లో కృతిమ మేదస్సు సాంకేతికత వలన వచ్చే సమస్యల గురించి నిపుణులు, ఉపాధి రంగ మేధావులు అంతగా పట్టించుకోకపోయినా రాను రాను ఈ సమస్య గురించి ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.ఉదాహరణకు హ్యూమన్ కంపాటబుల్: ఏఐ అండ్ ది ప్రాబ్లమ్ ఆఫ్ కంట్రోల్' అనే ఒక కొత్త పుస్తకంలో "మనం భయపడేలా మనుషులకు వ్యతిరేకంగా రోబోట్లు స్వీయ అవగాహనను పెంచుకోవడం లేదు. కానీ, యంత్రాలు మనం వాటికి ఇస్తున్న లక్ష్యాలను అందుకునేందుకు చాలా సమర్థంగా పనిచేస్తున్నాయి. అంటే, వాటికి తప్పుడు లక్ష్యాలు ఇస్తే, అనుకోకుండా మనమే తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది" అని రచయిత, బెర్కెలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టువర్ట్ రస్సెల్ చెప్పారు. ఒక రోబోట్ చేయాలనుకుంటున్న లక్ష్యం సరైనది కాకపోయినప్పుడు, అది నిజానికి మానవజాతికి శత్రువు అవుతుంది. ఆ శత్రువు మనకంటే శక్తివంతమైనదనే విషయం మర్చిపోకూడదు" అని రస్సెల్ చెబుతున్నారు. అంతేకాకుండా వెయ్యి మంది చేసే పనిని ఒక రోబో చెయ్యడం వలన తొమ్మిది వందల తొంభై తొమ్మిది మంది ఉద్యోదాలు హుష్ కాకి అని సాఫ్ట్వేర్ రంగం నిపుణులు అభిప్రాయం వ్యక్తం చెసున్నారు. ఎ.ఐ ని ప్రవేశ పెట్టడం వలన అది సోషలిస్టు వ్యవస్థలో మనుషుల మీద పని భారాన్ని తగ్గిస్తుందే తప్ప అక్కడ ఉపాధి అవకాశాలను నాశనం చేయదు. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో అలా జరగదు. ఎందుకంటే ఈ వ్యవస్థ పని భారాన్ని పంచుకోవడం, ఉత్పత్తిని పంచుకోవడం అనే సూత్రాన్ని అనుసరించదు. సాంకేతిక అభివృద్ధిని అంగీకరిస్తూనే, భద్రతను కాపాడుకుంటూ, ఉత్పాదకతను పెంచడానికి కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలనేది సమాజంలోని అన్ని వర్గాలు ఎదుర్కొంటున్న ప్రశ్న.పై ఉదాహరణకు ఐ.ఐ ని ప్రవేశ పెట్టగానే 999 మందికి ఉద్యోగాలు పోతాయి. కొత్త టెక్నాలజీని ప్రవేశ పెట్టినందుకు అయ్యే అదనపు ఖర్చు వలన తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే యజమానులు అదనంగా ఉండే కార్మికులను తొలగించి తద్వారా తమ ఖర్చును తగ్గించుకుంటారు. ఇలా పనులు పోగొట్టుకున్న 50 మందీ నిరుద్యోగ సైన్యంలో కలుస్తారు.మీరు సృజనాత్మకత లేదా తెలివితేటలను నమ్ముతున్నారా? అవును అయితే, కృత్రిమ మేధస్సు మీ కప్పు టీ కాదు. అవి మీకు రూపకల్పన చేయడానికి మరియు సృష్టించడానికి మాత్రమే సహాయపడతాయి, మానవునికి ఉన్న ఆలోచనా శక్తిలో వారికి ఎటువంటి పాత్ర లేదు.మనుషులను యంత్రాలతో భర్తీ చేయాలనే ఆలోచన పెద్ద ఎత్తున నిరుద్యోగానికి దారి తీస్తుంది. మానవులు తమ సృజనాత్మక శక్తిని కోల్పోయి నీరసంగా మారతారు అన్నది మేధావుల అభిప్రాయం.కృత్రిమ మేధ సమాజంలోను, దైనందిన జీవితంలోను అనేక మార్పులు తెస్తోంది. సిరి, గూగుల్ అసిస్టెంట్, అమెజాన్ అలెక్సా వంటి కృత్రిమ మేధ ఆధారిత వ్యక్తిగత సహాయక యాప్‌లు స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ స్పీకర్లు, ఇతర పరికరాలతో అనుసంధానించబడి అనేక రకాల పనులనుచేస్తుంది. మన జీవితాలను సులభతరం, సౌకర్యవంతం, సౌఖ్యవంతం చేస్తుంది. కాకుంటే మానవులు యంత్రాలపై ఆధారపడటం మరింత పెరుగుతుంది.సాంకేతికత వారి పని సమయం తగ్గించకపోగా పనులు పోగొట్టి బజారులోకి నెడుతున్నది. పనుల్లో ఉన్నవారు కూడా ఎక్కువ గంటలు ఎక్కువ శ్రమ చేస్తూ భద్రత కోల్పోతున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ఉత్పాదకత నిరంతరాయంగానూ వేగంగానూ పెరగడం స్వతఃసిద్ధమైన ధోరణి. మరోవిధంగా చెప్పాలంటే నిరుద్యోగం పెంచడం దాని లక్షణం.త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 300 మిలియన్ ఫుల్‌టైమ్ ఉద్యోగాలకు సమానమైన ఉద్యోగాలను భర్తీ చేయగలదని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాచ్స్ నివేదిక పేర్కొంది. ఇది అమెరికా, యూరప్‌లో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న పనుల్లో నాలుగింట ఒక వంతు భర్తీ చేయగలదు. దీనితో నిరుద్యోగితా శాతం పెరగడం ఖాయం. అంటే, కొత్త ఉద్యోగాలు కేవలం ఎఐకి సంబంధించినవే ఉంటాయి.నేటి పోటీ ఉద్యోగ విపణిలో ఇప్పటికే పని దొరక్క ఇబ్బందులు పడుతున్న యువతకు ఇది ఆందోళన కలిగించే అంశమే. మానవులకూ వారు సృష్టించిన వాటికీ (నిర్జీవ సజీవ శ్రమల) మధ్య ఘర్షణ మరోసారి ప్రజ్వరిల్లుతుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానం వెలువలా వచ్చేస్తున్న నేటి నేపథ్యంలో ఇది మరోసారి విజృంభించనున్నది.మన భవిష్యత్తుకు ముప్పుగా పరిణమించే సంక్షోభాలకు సాంకేతిక మానవుల మైన మనమే కారణం. సంక్షోభాలను నివారించటం మన ఇష్టంపై ఆధారపడి వుంది. మన యంత్రాలు కృత్రిమ కార్యనిర్వాహక మేధస్సును అభివృద్ధి చేసే దాని కంటే వేగంగా సమిష్టి జ్ఞానాన్ని మనం అలవరచుకోవాలి.

**సి.హెచ్.ప్రతాప్**

# మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు



మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు ఆధునిక సమాజంలో క్రూరత్వం రాక్షసత్వం పెట్రేగి పోతుంది మానవత్వం మంట కలిసే సంఘటనలు నిత్యకృత్యమైనాయి క్షణికావేశంలో ప్రాణాలు ఆహుతౌతున్నాయి.బలహీనతలు రాక్షస ప్రవృత్తి పెట్రేగి మానవుడుదానవుడై అకృత్యాలకు అనర్థాలకు హత్యలు అత్యాచారాలు దోపిడీ దమనకాండలకు ఆజ్యం పోసే అల్లరిమూకల ఆందోళనలు ఊపందుకున్నాయి అహంకారం అహంభావం పురుషాధిక్యత స్త్రీఆధిక్యత ఆధిపత్య ధోరణులు సామాజిక రుగ్మతలుగ మారాయి సామాజిక చింతన నిర్వీర్యం మై ప్రేమానురాగాలు మానవ సంబంధాలు మసకబారి కృత్రిమంగా మారాయి మనిషిలో క్రూరత్వం ప్రభలి కరుణ దయ క్షమా గుణం నశించిస్వార్థం అహం అసూయ ద్వేషాలు ఏహ్యభావం కులాధిక్యత రాజ్యమేలుతుంది పెరిగిన సాంకేతికత సృజనాత్మకతను పెంచింది అన్వేషణ ధోరణి పెరిగింది మానవుల మధ్య దూరాన్ని పెంచింది మానవ సమాజం విచ్చిన్నత వైపు మొగ్గుచూపింది మద్యం మాదక ద్రవ్యాలు డ్రగ్స్ వినియోగం సోషల్ స్టేటస్ అయ్యింది సామ్రాజ్యవాదం ప్రపంచీకరణ యాంత్రీకీకరణ మనిషిలో వేగాన్ని పెంచింది అవగాహన ఆర్ధతను తుంచింది మానవ ప్రవృత్తి పోలికలు పోటీల విషవలయంలో చిక్కుకు పోయింది మానవ ప్రవృత్తి కలుషితమై స్వతంత్ర జీవితం అలవాటైంది సమిష్టి తత్వం అంతరించి వ్యక్తి స్వార్థం పెరిగింది బాధలు షేరింగ్ లేక కేరింగ్ కరువై ఆందోళనలు ఆస్తులైనాయి ఆత్మహత్యలే శరణ్యమైనాయి అలుకలు సంపదైనాయి మానవత్వం మరిసిన మనిషి తల్లి చెల్లి అన్నబార్య భర్త అన్నవావి వరుస మరిచిమనిషినిమట్టు పెట్టి శరీరభాగాలు వేరుచేసివికృతానంధం పొందే సంస్కృతిని అడ్డుకోవాలి మీడియా సినిమానైతిక విలువలనుప్రసారం చేయాలి మనో నిగ్రహం మనోధైర్యంమానవ ప్రగతికి పురోగతికి సోపానం కావాలి భారతీయ సంస్కృతి వారసత్వంఉమ్మడి కుటుంబాలు పునరుద్ధరణతో మమత మానవీయతాపరిమళాలు వెదజల్లే ఆత్మీయత అనురాగ సౌధాన్ని నిర్మిద్దాం.

**నేదునూరి కనకయ్య**

# పరోపకారం ప్రగతికి మార్గం



పరోపకారం ప్రగతికి మార్గం సంస్కారం నేర్పలేని చదువు సంతోషాన్ని ఇవ్వలేని సంపద జ్ఞానాన్ని ప్రసాదించలేని భక్తి ఎప్పుడూ నిరుపయోగమే.ఎవరికైనా ఉపకారం చేయాలి అంటే ముందు మీతల్లికి చేయండి ఎవరికైనా మర్యాద ఇవ్వాలి అనుకుంటే ముందుగా మీతండ్రికి ఇవ్వండి.నీమేలు కోరేవారే నిన్ను ప్రశ్నిస్తారు పొగిడే వారితో నీకు కీడు ఎక్కువ భజన చేసేవారే కాదు ప్రశ్నించే వారే నీ శ్రేయోభిలాషులు జీవితంలో ఎదగాలంటేకష్టాలు ఆటుపోట్లు తప్పవు సుఖానికి అలవాటు పడడం కంటే కష్టాలకు అలవాటు కష్టే సుఖే ఫలి అన్నారు పెద్దలు కష్ట పడిన వ్యక్తి ఎక్కడైనా రాణిస్తాడు ఆరోగ్య సంరక్షణ ఎప్పుడూ మందులతో సాధ్యం కాదు మెరుగైన సామాజిక సంబంధాలు సామరస్యం సంఘీభావం జీవన శైలిగా బతకాలి ఆరోగ్యాన్ని మార్కెట్లో కొనలేం బంధాలు అనుబంధాలు ప్రేమ మమత మాధుర్యమైన మాటలు స్నేహి తులు ఆత్మీయులు అభిమానుల స్వచ్చమైన నవ్వు ప్రేమ ఆప్యా యత అనురాగాలతో ఆనందం ఆహ్లాదం ఆరోగ్యం మనో శాంతి వశమౌతుంది స్వచ్ఛంధ సేవ సమాజ హితం పరో పకారం ప్రగతికి మార్గం

## పితృదేవతలకు మోక్షాన్ని ప్రసాదించే ఆలయం

# బ్రహ్మ కపాలం బద్రినాధ్..!



శివ పార్వతుల వివాహం జరిపిస్తున్నప్పుడు , బ్రహ్మ పంచ ముఖుడు, నాలుగు ముఖాలతో మంత్రోచ్చారణ చేస్తున్నాడు కాని, ఆయన ఊర్ధ్వముఖం పార్వతీదేవి సౌందర్యానికి మోహవశమైచేష్టలుడిగి చూస్తుండిపోయింది, అది గ్రహించిన పరమ శివునికి ఆగ్రహం వచ్చింది, బ్రహ్మకు బుద్ధి చెప్పాలని చేయి చాచి ఒక దెబ్బ వేసాడు, మహేశ్వరుడి చేతి దెబ్బ అంటే సామాన్యమైనది కాదు కదా! దాని ప్రభావానికి బ్రహ్మ ఊర్ధ్వముఖం తెగిపోయింది కాని అది కింద పడలేదు, శివుడి అరచేతికి అతుక్కుపోయింది, ఎంత విదిలించిన అది ఆయన చేయిని వదలలేదు, క్రమక్రమంగా ఎండి చివరికి అది కపాలంగా మారిపోయింది. బ్రహ్మ అపరాధం చేశాడు, దానికి శివుడు శిక్ష విధించాల్సి వచ్చింది, అయితే అది సరాసరి బ్రహ్మ హత్యా పాతకంగా పరిణమించి, ఆ పాపం అంతటి మహాదేవుడికి అంటింది, జగత్ప్రభువు, అంతటి తపశ్శాలికి ఆ పాపఫలం తప్పలేదు, దేవతలందరిని పిలిచి నిస్సంకోచంగా జరిగినదంతా వారికి చెప్పి తన పాపానికి ప్రాయశ్చిత్త మార్గం ఏమిటొ సూచించమని పరమశివుడు అడిగాడు, " దేవాదిదేవా నీకు తెలియని ధర్మం లేదు, ఈ జగత్తును నడిపిస్తున్నవాడివి, శాసించగలిగినవాడివి, అయినా మా మీద కృపతో ఒక సలహా ఇవ్వమని కోరావు కనుక మా మేధస్సు పరిమితికి తోచింది చెపుతున్నాము, ఈ కపాలాన్నే భిక్షా పాత్రగా భావించి, ఇంటింటికీ తిరుగుతూ ప్రతీచోటా నీ పాపం చెప్పుకుని భిక్షమడుగుతూ వెళ్ళు, కొంత కాలానికి ఆ కపాలం రాలిపోవచ్చును అని చెప్పరు దేవతలు. పరమశివుడికి ఇది ఉచితం అనిపించింది భిక్షువుగా మారి ముల్లోకాలు తిరుగుచూ మళ్ళీ తన వివాహం జరిగిన చోటుకే చేరాడు, హిమాలయ పర్వతాలలో తాను పూర్వం కేదారేశ్వరుడుగా అవతరించి ఉన్నడు, అందుకు సంతసించిన మామ హిమవంతుడు ఆ ప్రాంతాలలోని శిఖరాలను, నదులను శివుడికి కానుకగా ఇచ్చేశాడు, అది తెలుసుకున్న నారాయణుడు శివుడివద్దకు వచ్చి " పరమశివా నీ అధీనంలో ఇన్ని శిఖరాలు ఉన్నాయికదా!ఈ బదరీవనంలో ఉన్న శిఖరాన్ని నాకు కానుకగా ఇవ్వవా అని అడిగాడట, నారాయణుడు అంతటివాడు అడిగితే శివుడు తాను ఎలా ఇవ్వకుండా ఉండగలడు, పరమ సంతోషంతో ఆ శిఖరాన్ని ఇచ్చేశాడు శివుడు,అప్పటినుండి శ్రీమన్నారాయణుడు బదరీ నారాయణుడై అక్కడా వెలిశాడు.ఆ తరువాత శివుడు ఆయనదగ్గరకే భిక్షకు బయలుదెరాడు, ఆ సంగతిని విష్ణుమూర్తి ఇట్టే గ్రహించాడు," పరమ శివుడే నాదగ్గరికి భిక్షకి వస్తున్నాడు, వాస్తవానికి ఇది ఆయన ఇల్లే, తన ఇంటికే ఆయన భిక్షకు వస్తున్నాడు అంటే అది ఆ మహా యోగి వైరాగ్యానికి పరాకాష్ట, ఈ అద్భుత సన్నివేశాన్ని జగత్విదితం చేయాలి, ఇది వాస్తవానికి శివక్షేత్రం, ఇందులో నేను( విష్ణువు) ఉన్నాను, ఇక్కడికి శివుడు బ్రహ్మ కపాల సహితుడై వస్తున్నాడు, చిరకాల శివ హస్త స్పర్శ వల్ల దానిలోని దుర్భావనలు అన్ని నశించిపోయాయి. ఇప్పుడది పరమపవిత్రం దాన్ని ఇక్కడే సుస్థిరం చేయాలి దానికితోడు విష్ణు శక్తి, శివ శక్తి ఇక్కడ కలిసి ఉన్నాయి అని" భావిస్తు విష్ణువు శివుడికి ఎదురేగి ఆయన కపాలంలో భిక్ష వేయబోయాడు, అంతే ఆ కపాలం కాస్తా ఊడి క్రిందపడిపోయి శిలామయ శివలింగ రూపంగా మారిపోయింది, అప్పటినుండి బదరీనారాయణుడి సన్నిధిలో ఉన్న శివలింగరూపధారి అయిన బ్రహ్మకపాలం మహా క్షేత్రమైంది, తమ పితృదేవతలను పునరావృతరహిత శాశ్వత బ్రహ్మలోకానికి పంపించుకునేవారికి రాజ మార్గం అయ్యింది. బ్రహ్మకపాలం బదరీనాథ్‌లో వుంది. బదరీనాథ్‌లోని ఆలయం అలకనంద అనే నది ఒడ్డునే ఉంది. ఆలయం దగ్గర నుంచి నది ఒడ్డు వెంటే, పొడవుగా ఉన్న మెట్ల మీదుగా నడుచుకుంటూ సుమారు 50 గజాలు వెళితే, అక్కడ నది ఒడ్డు పైన సుమారు పది అడుగుల పొడుగు, ఆరు అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల మందం ఉన్న ఒక బండ ఉంది. అదే మనం చెప్పుకునే బ్రహ్మకపాలం. ఆ బ్రహ్మ కపాలం దగ్గర పితృదేవతలకు శ్రాద్ధ కర్మ నిర్వర్తిస్తే, వారికి స్వర్గప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అక్కడే ఒక రేకుల షెడ్డు ఉంది. పితృకర్మ చేయదలచు కు న్నవారిని అక్కడ ఉండే పురోహితులు, ఆ షెడ్డులో కూర్చోబెట్టి చేయించి, వారి దగ్గరి నుంచి సుమారు మూడు వందల రూపాయలు తీసుకుంటారు.

**సేనాధిపత్యం రమేష్**

# సోలార్ గ్రామాలు

దేశంలోనే తొలిసారిగా సంపూర్ణమైన సోలార్ గ్రామంగా గుజరాత్ లోని మొడేరా గ్రామాన్ని తీర్చి దిద్దడానికి కొన్నాళ్ళకు కింద కార్యాచరణ మొదలైంది.అభివృద్ధి,పరిణామాలపై ఇంకా సమీక్షలు జరగాల్సివుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ,సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 24ఐ7 అన్నట్లుగా అన్నివేళలా అంతటా సౌరశక్తి వెలుగాలన్నది లక్ష్యం. ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్న కాలుష్యం,భయానకంగా మారుతున్న పర్యావరణం,ప్రబలుతున్నజివింత వింత వ్యాధులు, అంతకంతకు పెరుగుతున్నవిద్యుత్ ధరలు,తరిగిపోతున్న సహజవనరుల నడుమ సౌరశక్తిని సద్విని యోగం చేసుకొనే దిశగా వేసే ప్రతి అడుగూ ప్రశంసాపాత్రమే.దేశంలో సూర్యదేవాలయాలున్న అతి కొద్ది గ్రామాల్లో మొడేరా ఒకటి.సౌర్య దీప్తులు దేశంలోని ప్రతి గ్రామంలో విరగబూసినప్పుడేజాతి జ్యోతి మరింతగా వెలుగుతుంది.గుజరాత్ అభివృద్ధి నమూనాను అన్ని రాష్ట్రాలలో ప్రతిస్పందించేలా కేంద్రం కార్యాచరణ చేపట్టాలి.ప్రధాని సొంత రాష్ట్రంలోనే కాదు, అన్ని రాష్ట్రాలలోనూ సౌర గ్రామాల సంఖ్య పెరగాలి. 2014 లో మోదీని దేశ ప్రజలు ప్రధానమంత్రిగా ఎన్నుకున్న కారణాలలో గుజరాత్ అభివృద్ధి కూడా ఒక ముఖ్యమైన అంశం. 2014,2019లో వరుసగా రెండు సార్లు ప్రధానిగా ఆయనకు ప్రజలు పట్టం కట్టారంటే ఆయనపై పెట్టుకున్న విశ్వాసంమరో ముఖ్య కారణం. 2024లోనూ ముచ్చటగా మూడోసారి కూడా ప్రధానమంత్రి సింహాసనాన్ని అధిరోహించారు.ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోనూ బిజెపికి పట్టంకట్టారు.ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత నేడు మరింత పెరిగింది.గత పదేళ్లలో దేశంలోని అనేక రాష్ట్రాలు కూడా బిజెపి వశమయ్యాయి. దానికి కారణాలు అనేకం ఉండవచ్చు,తమకు గెలుపునిచ్చిన ప్రజలు కూడా జీవితంలో గెలిచేట్లు,జీవనాలు వెలిగేట్లు చూడడం ఏలికల ముఖ్య బాధ్యత.చాలా వరకూ సహజవనరులను మనిషి తన ఆర్థిక స్వార్థంతో మట్టుపెట్టాడు.అయినా ఇంకా ఎంతో అమూల్యమైన సహజ సంపదమన చుట్టూ వుంది.ప్రణాళికా బద్ధంగా దానిని సద్వినియోగం చేస్తే జాతి ప్రగతి వేగం ఎన్నోరెట్లు ఊపందుకుంటుంది.సహజ వనరులను సద్వినియోగం చేసుకొని పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యం.ఇప్పటికీ విద్యుత్ సమస్యలు తీరడం లేదు.ముఖ్యంగా ఎండాకాలం వచ్చినా,వర్షాలు పెరిగినా పల్లెలు చీకట్లోనేమగ్గుతున్నాయి.విద్యుత్ సంస్కరణలు జరగాలని నిపుణులు మొరపెట్టుకుంటున్నా అది అరణ్యరోదనగానే మిగులుతోంది.ఈ క్రమంలో సౌరశక్తిని సద్వినియోగం చేసుకుంటూ సౌరవిద్యుత్ వాడకం పెరిగితే ఖర్చులు కూడా అదుపులోకి వస్తాయి.వృథా డబ్బు ఆదా అవుతుంది.సౌర శక్తి వాడకంపై ఇంకా చాలినంత అవగాహన ప్రజల్లో రాలేదు.సూర్యరశ్మి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ ను సౌరవిద్యుత్ అంటారు. 1980దశకం నుంచే సౌర విద్యుత్ వినియోగంపై అడుగులు పడడం మొదలయ్యాయి.ఉత్పత్తి చేసే ప్లాంట్ల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి.ఇందులో కర్ణాటకలోని పావగడ ప్రాంతంతలమానికంగా నిలుస్తోంది.మనిషి మొదలు అనేక జీవరాసులకు అందే శక్తిలో ఎక్కువ భాగం సూర్యుడిదే.ఈ శక్తి అపారమైంది.దీనిని ఇంకా ఎన్నో రెట్లు వాడుకోవాల్సివుంది. సౌరశక్తిని సద్వినియోగం చేసుకోవడం వల్ల ఎన్నో దీర్ఘకాలిక ప్రయోజనాలు దక్కుతాయి.కాలుష్యం తగ్గిపోతుంది. పర్యావరణం పచ్చగా ఉంటుంది.ఈ ప్రపంచంలో మనంఒక సంవత్సరం పాటు ఉపయోగించే శక్తి కంటే ఒక గంటలో వెలువడే సౌరశక్తి ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుంది.సోలార్ వస్తువుల ధరలు ఎక్కువగా ఉండడం వల్ల ఈ ఉత్పత్తుల వినియోగం పట ఎక్కువమంది శ్రద్ధ చూపించడం లేదని పరిశీలకులు అంటున్నారు.దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.సోలార్ కార్లు,బైక్ లు పెరగాలని నిపుణులు సూచిస్తున్నారు.సౌరశక్తిని నిల్వవుంచే వ్యవస్థలు పెరగాలి.పారిశ్రామికవేత్తలను,శాస్త్రవేత్తలను, రాష్ట్ర ప్రభుత్వాలను,ప్రజలను సౌరశక్తి వినియోగం దిశగా అనుసంధానం చేయడంలో కేంద్రం మరింతగా కదలాలి.ఉత్పాదకతకు ప్రోత్సాహకాలను పెంచాలి.గుజరాత్ లోని మొడేరా తరహా గ్రామాలను దేశంలో పెద్ద స్థాయిలో తయారు చెయ్యాలి.ముఖ్యంగా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత ఆరోగ్యకరంగా సాగాలి.ప్రత్యక్ష నారాయణుడి ప్రభ దేశంలో ప్రకాశమానమయ్యేలా గట్టి అడుగులు పడాలి.

# సంక్రాంతి పండగంటే..పందాలేనా..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్ళు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెరచాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్థం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిదిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలో పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరితెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరితేరిన కన్స్‌టలెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పొగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది.

# సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**తిరువూరు జనవరి 15(ఆంధ్రపత్రిక):** విస్సన్నపేట మండలం తాత కుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. సంక్రాంతి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారంవిచ్చేసిన ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు బుల్లెట్ రైడ్ చేస్తూ అభిమానులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం నుంచి ఆచారంగా వచ్చిన సంప్రదాయ క్రీడలు ఎంత గానో ఉత్సాహపరుస్తున్నాయన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కనుమ నాడు కాకర్లలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును కాకర్ల టిడిపి సీనియర్ నాయకులు సుంకర కృష్ణమోహన్ ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలం కనుమ శ్రమ కోర్చిన పశువులకు అందించే గౌరవం కనుమ అని పేర్కొన్నారు. అందరం కలిసి కష్టసుఖాలు పంచుకునే పర్వదినం సందర్భంగా తిరువూరు నియోజవర్గ ప్రజలకు కనుమ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కొలికపూడిశ్రీనివాస రావు

## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కాగిత కృష్ణ ప్రసాద్, పోతన స్వామి



**గూడూరు, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి సంబరాలు భాగంగా గూడూరు గాంధీ బొమ్మ సెంటర్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు మూడో రోజు చేరుకున్నాయి. కనుమ సందర్భంగా బుధవారం ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. 110 మంది ముగ్గులు పోటీలో పాల్గొనగా నలుగురిని విజేతలుగా ప్రకటించడం జరిగింది, మొదటి విజేతలుగా బి. అరుణకు 6000, కే.భవానికి,6000, రెండవ బహుమతి విజేత ఆర్. మీనాకు 3000, మూడో బహుమతి విజేత ఎస్. పవిత్రకు 2000 రూపాయలు పెడన నియోజవర్గ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతి విజేతలకు నగదు పంపిణీ చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కూటమి నాయకులు గోపి నాగబాబు,పోతన రామోజీ, అన్నం హరి రామకృష్ణ, ఎన్ ఏ బేగ్, కోలపల్లి రజిని,కట్ట మునేశ్వరరావు, గొరిపర్తి ఫణి రాజు, సర్పంచ్ లింగం సులోచన రాణి, సంకుల అయ్యప్ప,సాత కుమారస్వామి, సుబ్బారావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

## ఈవీఈ ఓపెన్ బ్యాడ్మింటన్ విన్నర్స్ తాడేపల్లి , జీ కొండూరు

### రంగవల్లుల పోటీలతో ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు



**విజయవాడ రూరల్,జనవరి 15, (ఆంధ్రపత్రిక) :** సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజనీర్స్ (ఈవీఈ) ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కొత్తూరు తాడేపల్లి, జీ కొండూరు జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో విజేతలుగా నిలిచాయి. సంక్రాంతి పండుగ సమయంలో యువత కోడి పందేలు, జూదానికి దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి 12 ఏళ్లగా ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన బుధవారం ఫైనల్స్ నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో కొత్తూరు తాడేపల్లికి చెందిన సతీష్, విజయ్‌కుమార్ జంట ప్రథమస్థానం సాధించగా, జీ కొండూరుకు చెందిన శ్రీనివాస్, లక్కీ జోడి రెండో స్థానంలో నిలిచింది. అలాగే జూనియర్స్ విభాగంలో జీ కొండూరుకు చెందిన నవీన్, శంకర్ జోడి ప్రథమస్థానం, కొత్తూరు తాడేపల్లికి చెందిన నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్ జోడి రెండోస్థానంలో నిలిచాయి. ఇదిలావుండగా, సంక్రాంతి సంబరాల చివరి రోజున సాంప్రదాయబద్దంగా సంబరాలు నిర్వహించారు. మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడా వేదాద్రి, కుటుంబ సభ్యులతోపాటు మిత్రులు కారంపూడి శ్రీనివాసరావు, పలగాని గువయ్య, చనుమోలు రాజి, కోనేరు శ్రీకాంత్, అంకెం విష్ణు చైతన్య విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం వేదాద్రి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలలో యువత నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో బ్యాడ్మింటన్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈవీఈ తరపున ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



**మంత్రాలయం , జనవరి 15( ఆంధ్రపత్రిక):** క్రీడాకారులు గెలు పోటములను సమానంగా స్వీకరించాలని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని 52బ సాపురం గ్రామంలో రాంపురం రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం ను పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. పోటీల్లో విన్నర్ జట్టు గా గెలుపొందిన ఎస్బీ లైన్స్ టీంకు రూ 15 వేలు, రన్నర్ జట్టు గా గెలుపొందిన భీమ11 జట్టు కు రూ 10 వేలు నగదును ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోద రుల ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ లు నాగరాజు, హేమంత్, భీమ, ఉరుకుంద, వినోద్ తదితరులు ఉన్నారు.

## రమణీయం రామలింగేశ్వరుడి రథోత్సవం

### భక్తులతో కిక్కిరిసిన రాంపురం క్షేత్రం...





**మంత్రాలయం, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం రమణీయంగా సాగింది. ఆలయ ధర్మకర్తలు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి నేతృత్వంలో వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి.... ముందుగా ఉత్సవమూర్తి రామలింగేశ్వరుడికి గ్రామోత్సవం నిర్వహించి ధర్మకర్తల ఇంటి వరకు కడు వైభవంగా ఉత్సవమూర్తి ని ఊరేగించారు... అక్కడ స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి పల్లకిలో ఆలయం వరకు ఊరేగింపు గా తీసుకుని వచ్చారు.... అనంతరం అర్చకులు వేదపఠనాలు గావిస్తూ మహా రథం పై కొలువుంచి యాత్రకు అంకురార్పణ పలికారు.. శివనామస్మరణ పఠిస్తూ భక్తులు రథం గొలుసులను చేతబూని రథాన్ని ముందుకు లాగారు. ఆలయం నుంచి 100 మీటర్లు మేర రథాన్ని లాగి తిరిగి యథా స్థానానికి చేర్చారు.. వేలాదిగా భక్తులు కర్ణాటక, తెలుగు రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో రాంపురం క్షేత్రం రద్దీగా గా మారింది. జాతర లో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరు,గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి కి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి, వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి కి, వై. మనోజ్ రెడ్డి కి, వై. భీమారెడ్డి కి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు....

**హాజరైన ప్రముఖులు:** శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంను పురస్కరించుకుని రథోత్సవ కార్యక్రమానికి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు వై. సీతారామిరెడ్డి, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ. మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, ఎమ్మెల్యే లు వై. బాలనాగిరెడ్డి, విరుపాక్షి, మాజీ ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి, జిల్లా నాయకులు వై. ప్రదీప్ రెడ్డి, వై. మనోజ్ రెడ్డి, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి తో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

**70 మందితో బందోబస్తు :** శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ సందర్భంగా కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ లు విజయ్ కుమార్, చంద్రమోహన్, నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 70 మంది సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

## శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం

**తిరుమల, జనవరి 15, ( ఆంధ్రపత్రిక):** పవిత్రమైన ధనుర్మాసం మంగళవారం ముగియడంతో బుధవారం ఉదయం నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరు 16వ తేదీ ఉదయం నుండి ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో డిసెంబరు 17వ తేదీ నుండి శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది. అయితే జనవరి 14వ తేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికావడంతో, జనవరి 15వ తేదీ నుండి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమైంది.

## స్వామి వారిని దర్శించుకున్న బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు. జనవరి 15 (ఆంధ్రపత్రిక):** శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక. బుట్టా ఫౌండేషన్ అదినేత బుట్టా నీలకంఠ శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బుట్టా రేణుక. బుట్టా నీలకంఠ లను ఆశ్వీరోదించారు. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా" రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, చేనేత జిల్లా అధ్యక్షుడు ఏం కే శివ, జిల్లా ఆర్గనైజర్ కొమ్ము రాజశేఖర్,2 వ వార్డ్ ఇంచార్జ్ చంద్రశేఖర్, బసిరెడ్డి,రఘువీర్,పామయ్య , భక్తాదులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నింటిన సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు

### - బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు- విజేతలకు బహుమతులు ప్రదానం





**ఎమ్మిగనూరు, జనవరి 14 (ఆంధ్రపత్రిక):** అంబరాన్నింటిన సంక్రాంతి పండుగ మహిళలు సంబరాలు పురస్కరించుకుని మంగళవారం వైయస్సార్సిపి కార్యాలయం నందు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక. బుట్టా నీలకంఠప్ప. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. వైసీపీ వీరశైవ విభాగ రాష్ట్ర అధ్యక్షులు వై. రుద్ర గౌడ్. వైసీపీ పట్టణ అధ్యక్షులు నాగశేషప్ప. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్. మాచాని వెంకటేష్. మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ యూకె రాజశేఖర్. కౌన్సిలర్ శివ ప్రసాద్. నాగార్జున రెడ్డి. పాల శ్రీనివాసులు. వైసీపీ నాయకులు గడ్డం నారాయణరెడ్డి. వీరుపాక్షి రెడ్డి. నందవరం వైసిపి మండల అధ్యక్షులు శివప్ప గౌడు. వైసీపీ రాష్ట్ర నాయకులు లక్ష్మికాంత రెడ్డి. నేతృత్వంలో మహిళలకు ముగ్గుల పోటీలు పోటాపోటీగా రసవత్తరంగా సాగింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి లను సన్మానించారు. అనంతరం ముందుగా ముగ్గుల పోటీలు సుమారుగా 105 మంది మహిళలకు టేబుల్స్ ఏర్పాటు చేసిన వాటి చిత్రాలను వైసిపి నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక తిలకించారు. అందులో వేసిన ముగ్గుల చిత్రాల్లో ఐదు మందికి విజేతలుగా ప్రకటించారు. ప్రదాన విజేతలకు ప్రదాన బహుమతులు ఏర్పాటు చేశారు. పోటీల్లో విజేతల మహిళలకు మొదటి విజేతగా జి.లక్ష్మి దేవి కి బహుమతి వాషింగ్ మిషన్ ప్రదాన చేయడం జరిగింది.రెండవ విజేతగా ప్రవళిక కు బహుమతి ఫ్రిజ్ ప్రదాన చేయడం జరిగింది. మూడవ విజేత గా ఇందిరా కు బహుమతి మొబైయిల్ ప్రదాన చేయడం జరిగింది. నాల్గవ విజేతగా వసుంధరా కు బహుమతి టీవీ ప్రదానం చేయడం జరిగింది. ఐదవ విజేతగా అనంత స్వాతి కి బహుమతి గ్రైండర్ ప్రదాన చేయడం జరిగింది. మిగిలిన పోటిల్లో పాల్గొన్న ప్రతి మహిళలందరికి హాట్ బాక్స్ లు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్జీ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ముగ్గుల పోటీల్లో పాల్గొనడం హార్షిం చదగవిషయం అన్నారు. పోటిల్లో గెలుపు ఓటమి వారందరికీ శ్రమ కు తగిన ఫలితం గా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది ఎవరు ని రాశ చెందకూడదన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేసె ందుకు నన్ను ముందుంచి తెరవెనుకన నా భర్త తను వెన్నంటు నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని తపన మా ఆయనలో వుందన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు ముందుముందు మరి ఎన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు మా ఆయన శ్రీకారం చుట్టనున్నారన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు నాగశేషప్ప మాట్లాడుతూ బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు పురస్కరించుకుని ప్రభుత్వం ఆస్పత్రిలో 200 కుర్చీలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం ప్రజా సేవా కార్యక్రమాలకు అంకితం కావడం ఎమ్మిగనూరు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు మావంతు తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానన్నారు. వైసీపీ ప్రతినిధి కె. సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సాహించెందు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. బుట్టా ఫౌండేషన్ అదినేత బుట్టా నీలకంఠ ప్ప అనేక సేవా కార్యక్రమాలు పేద లకు అండగా వుంటూ అత్యవసర పరిస్థితుల్లో సేవలు అంది ంచడం గర్వించదగు విషయం అన్నారు. చిన్న అవసరమైన పరిస్థితుల్లో నేనున్నాను అంటూ సాంఘిక పరమైన సేవల్లో మరెందరికో అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మైనార్టీ నాయకులు కౌన్సిలర్ ఖాశీమ్ బేగ్. కేశవ రెడ్డి. బసిరెడ్డి. వైసీపీ మైనార్టీ నాయకులు అల్తాఫ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేణుగోపాలస్వామివారి నగరోత్సవం



**విజయవాడ పశ్చిమ, జనవరి 15, (ఆంధ్రపత్రిక) :** స్థానిక కొత్తపేటలోని శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి నగరోత్సవం మంగళవారం వన్ టౌన్ వీధుల్లో ఘనంగా జరిగింది. దేవస్థానం పాలక కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కార్యదర్శి మురపాల దుర్గారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం వన్‌టౌన్, కొత్తపేట, శ్రీను హెూటల్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా జరిగింది. శ్రీ వేణుగోపాలస్వామి వారి రథోత్సవం బ్రాహ్మణవీధిలోకి రాగానే మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు స్వామివారి రథంను భక్తి ప్రపత్తులతో కొద్ది దూరం లాగి స్వామివారికి తన వంతు సేవలు అందజేశారు. రథంపై శ్రీవేణుగోపాలస్వామి, రుక్మిణీ, సత్యభామ భక్తులకు కన్నులపండువగా దర్శనమిచ్చారు. శ్రీస్వామివారి నగరోత్సవం సంద ర్భంగా వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

## 43వ డివిజన్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**విజయవాడ పశ్చిమ, జనవరి 15, (ఆంధ్రపత్రిక) :** సంక్రాంతి పండగ సందర్భంగా స్థానిక 43 డివిజన్ ఊర్మిళా నగర్‌లో తెలుగుదేశం 43వ డివిజన్ అధ్యక్షులు కొనికి కొండయ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగిన ఈ ముగ్గుల పోటీల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం విజేతలైన మహిళలకు బహుమతులను అంద చేసారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత. తెలుగు మహిళ నాయకురాళ్లు షేక్ నసీమ, పేన్నా ఈశ్వరమ్మ, లక్కు శాంతి, మల్లేశ్వరి, వాణి, మీరాబి, మరియమ్మ స్థానిక నాయకులు మాగం ఆత్మారాము, బత్తుల వెంకటేశ్వర్లు, పెన్నా వెంకటేశ్వర్లు, జి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**విజయవాడ పశ్చిమ , జనవరి 15, (ఆంధ్రపత్రిక) :** స్థానిక వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థినీ విద్యార్థులు చేతుల మీదుగా ముఖ్య అతిథులకు, శ్రేయోభిలాషులకు, దాతలకు సంక్రాంతి ఆతిథ్యం ఇచ్చి పండగ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకట రమణ, మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమ్మతల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రజా వైద్యశాల డాక్టర్ వి. శ్రావణ్ కుమార్, జనసేన కార్యకర్త కూర్మారావు , ఆర్.టి.ఐ మీడియా సభ్యుడు రూపునాథ్, గురు భవాని పోలవరపు దుర్గారావు, రోటరీ క్లబ్ జగన్మోహన్‌రావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి విన య్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతు సంస్థ నిర్వహణ ఆర్థిక ఇబ్బందులతో కష్టంగా మారినందున వదాన్యులు ముందుకువచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల, గోవింద్, అయ్యప్ప, బుజ్జి, అజయ్, నిఖిల్, చైతన్య, రాము, సంస్థ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మకర జ్యోతి



**చల్లపల్లి, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** మకర సంక్రాంతి సందర్భంగా చల్లపల్లిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాల్లో మకర జ్యోతి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శబరిమలలో మకర జ్యోతి దర్శనం ఇచ్చే సమయంలో స్థానికంగా ఆలయాల్లో కర్పూర జ్యోతిలను వెలిగించారు. స్థానిక నిమ్మల తోటలోని హరిహరపుత్ర శ్రీ అయ్యప్పస్వామి క్షేత్రంలో ఆలయ వ్యవస్థా పకులు అన్నవరపు పాండు రంగారావు గురు స్వామి దంపతులు మకర జ్యోతి సందర్భంగా కర్పూర జ్యోతిని వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చల్ల పల్లి గ్రామదేవత శ్రీ సంపటాలమ్మ తల్లి ఆలయ ఆవ రణలోని శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కర్పూర జ్యోతిని వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు దాతల సహాయం నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సహకారంతో వస్త్రదానం

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వంటపాత్రలు, హెవీ టార్పాలిన్, బియ్యం, సరుకులు సహాయం



**చల్లపల్లి, జనవరి 15( ఆంధ్రపత్రిక ):** అగ్ని ప్రమాద బాధితులను దాతలు ఆదుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలా బ్రహ్మేంద్ర విజ్ఞప్తి చేశారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో జడ్పీ హైస్కూల్ వెనుక ఇటీవల నిరు ఓపేద కుటుంబానికి చెందిన గొరిపర్తి శ్రీనివాసరావు - సుబ్బరావమ్మ కుటుంబం నివసించే పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలి ంపోయింది. బాధితులను బుధవారం రెడ్ క్రాస్, గ్రామీణ యువజన వికాస సమితి ప్రతినిధులు పరామర్శించారు. నిగడ్డ నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సహకారంతో సమితి సభ్యులు చీరలు, దుప్పట్లు, లుంగీలు అందచేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**చల్లపల్లి, జనవరి 15(ఆంధ్రపత్రిక):** ప్రముఖ పారిశ్రామికవేత్త, వితరణశీలి, కోనేరు వెంకట్రామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కోనేరు మారుతీప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని మిత్రబృందం స్థానిక సీయోను అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, తొట్టెంపూడి మల్లి, అంబటి భువనేశ్వరరావు, బుల్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మేనకోడళ్లు ఆశ్రమ నిర్వహణకు ఐదు వేల రూపాయలు వితరణగా అందించారు.

## వెలివోలులో జోరుగా కోడిపందాలు..జూదాలు



**చల్లపల్లి, జనవరి 15(ఆంధ్రపత్రిక):** సంక్రాంతి సందర్భంగా చల్లపల్లి మండలం వెలివోలులో కోడి పందాలు, జూదాలు జోరుగా సాగాయి. వెలివోలు వంతెన దాటిన తర్వాత కరకట్ట దిగువన పెద్ద ఎత్తున బరులు ఏర్పాటు చేయటంతో సోమవారమే పందాలు ప్రారంభమై బుధవారం వరకూ సాగాయి. కోడి పందాలు ఒక్కటే కాకుండా జూదక్రీడలు సైతం ఏర్పాటు చేయటంతో ఆ ప్రాంతం పందెం రాయు ళ్లు, జూదరులతో సందడిగా మారింది. కోడిపందాలతో పాటు పేకాట, చిత్తులాట, లోనా..బయటా వంటి జూద క్రీడలు సాగాయి. దీంతో పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున బరులుతీరారు. కోడిపందాలు, జూదాలు ఆడితే సహించేది లేదన్న పోలీసు అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు.

## ఆర్వీ.ఎస్.ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగవేణి



**ఓబుల దేవర చెరువు జనవరి 15 (ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర వాల్మీకి సేవ సంఘం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి కి చెందిన నాగవేణిను ఎంపిక చేస్తూ ఆ సంఘము రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్, సంయుక్త కార్యదర్శి ఆనంద్, అధికార ప్రతినిధి మేకల శివప్రసాదకు మరియు మండల నాయకులకు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి సవితమ్మకు గజమాలతో సన్మానం



**హిందూపురం, జనవరి 15 ( ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర మంత్రి సవితమ్మ జన్మదినం సందర్భంగా పట్టణంలో మంత్రి మేనల్లుడు భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జన్మదినం సందర్భంగా ఆమె మేనల్లుడు మారుతి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18న పురానికి శృంగేరి స్వామీజీ రాక

**హిందూపురం, జనవరి 15 ( ఆంధ్రపత్రిక ):** శృంగేరి స్వామీజీ భారతీ ఆగమనం, శృంగేరి శారదా పీఠాధీశ్వరులు అనంత శ్రీ విభూషిత శ్రీశ్రీ భారతి తీర్థ స్వామీజీ అనుగ్రహం ఆశీస్సులతో కరకమల సంజాతులైన శ్రీ విధుశేఖర భారతీ స్వామీజీ 18న హిందూపురం విచ్చేయనున్నారని బ్రాహ్మణ సేవా ట్రస్ట్ చైర్మన్ బి.ఎస్. విద్యాసాగర్, ప్రతినిధులు తెలిపారు. శ్రీ భవాని శంకర్ సేవా సమితి, శ్రీ గాయత్రీ సేవా సమితి,శ్రీ గాయత్రీ మహిళా మండలి, శ్రీ శారదా దేవి మహిళా మండలి సంయుక్త గా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో స్వామీజీ పాల్గొంటున్నట్లు తెలిపారు.సనాతన ధర్మ పరిరక్షణ ప్రవచనం, ప్రజల్లో అశాంతి పేరుకుపోవడంతో వారిలో శాంతిని చేకూర్చాలని ఉద్దేశంతో శ్రీ భారతి తీర్థ సన్మాన గ్రహీత బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ వారిచే సాయంకాలం నాలుగు గంటలకు సనాతన ధర్మ పరిరక్షణ విషయంపై ఉపన్యాసం చేసి ప్రజలను జాగృతం చేస్తారన్నారు. శ్రీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, వేద పండితులు, పురోహితులు, గురువులు, ప్రముఖుల ద్వారా పూర్ణకుంభంతో సాయంకాలం ఐదు గంటలకు స్వాగతం స్వీకరించిన శ్రీ విధుశేఖర స్వామీజీ చేతుల మీదుగా నానెప్ప నగర్ లోని శ్రీ గాయత్రీ దేవి అమ్మవారికి పుష్ప సమర్పణ చేసి హారతి గావిస్తారన్నారు. అనంతరం గురువులకు దూళిపాద పూజ, అనుగ్రహ భాషణం, సమస్త హిందూ భక్తులందరికీ గురువులచే ఫలమంత్రాక్షత వితరణ, భక్తాదులందరికీ అన్న అన్న ప్రసాదం ఉంటుందన్నారు. 18న శనివారం రాత్రి 8:30 గంటలకు సమస్త భక్తుల సమక్షంలో విధుశేఖర భారతి స్వామి వారిచే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి పూజ, అనంతరం అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. 19న ఆదివారం ఉదయం 10 గంటలకు పులమతి రోడ్డు లో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం పై నూతనంగా నిర్మించిన విమాన గోపురం, శ్రీ చక్రం, ధ్వజస్తంభం, గురువులు ప్రారంభించిన తరువాత మహా కుంభాభిషేకం చేస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ భవాని శంకర మఠానికి స్వామీజీ విచ్చేసి పూర్ణ కుంభం స్వాగతం స్వీకరిస్తారన్నారు. రానున్న జేష్ట శుద్ధ సప్తమికి అమ్మవారి ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు కావడంతో శ్రీ శారదా దేవి అమ్మవారికి విశేష పూజ, భక్తులకు ఆశీర్వాదం చేస్తారన్నారు. ఇక్కడే ఉన్న శ్రీ కాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి శివుడికి హారతి సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా ట్రస్ట్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, అనుబంధ సంఘాల ప్రతినిధులు కోరారు.

## ఘనంగా ప్రేమ్ కుమార్ జయంతి వేడుకలు



**హిందూపురం, జనవరి 15 ( ఆంధ్రపత్రిక ):** దళిత జాతి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన కీశే వెంకటప్ప వర్ధంతి, మాదిగ, మాదిగ ఉప కులాల హక్కుల గొంతుక, దండోరా ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ కోసం తన తుది శ్వాస వరకు శ్రమించిన దివంగత ఎమ్మార్పిఎస్ నాయకులు క్రీశే ప్రేమ్ కుమార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భగీరథ కూడలిలో నివాసం ఉంటున్న నిరు పేదలకు ప్రేమ్ కుమార్ తనయుడు, ఎమ్మార్పిఎస్ తాలూకా అధ్యక్షులు, 18వ వార్డ్ మునిసిపల్ కౌన్సిలర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ సుపరిచితులు, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, ఎమ్మార్పిఎస్ పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, టీచర్ సత్యవతి, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, ముస్లిం నగారా ఉమర్ ఫారూక్ ఖాన్, ఆర్. టి. సి. బాబాయ్య, అంజినరెడ్డి, ఎమ్మార్పిఎస్ రూరల్ ఇంచార్జ్ నాగార్జున, టైలర్ గంగాధర్, సడ్లపల్లి నాగరాజు, మేళాపురం నాగన్న, రామ్ చిరంజీవి, బుల్లెట్ రవి, ర్యాంబో వెంకటేష్, మద్దిపి అశ్వర్థ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప అఖండ జ్యోతి



**ఓబుల దేవర చెరువు జనవరి 15 (ఆంధ్రపత్రిక ):** వేలాదిమంది భక్తుల నడుమ కార్యక్రమాన్ని అయ్యప్ప అఖండ జ్యోతి ను మండలంలోని ఎం కొత్తపల్లి బండపై వెలిసిన అయ్యప్ప ఆలయలొ మంగళవారం (జనవరి 14) భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శబరిమల అయ్యప్ప ఆలయంలో అఖండ జ్యోతి సందర్భంగా మండలంలో కూడా అయ్యప్ప ఆలయంలో ఆలయ నిర్వాహకులు పచ్చర్ల ఆంజనేయ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు అఖండ జ్యోతిని దర్శించుకుని అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు. జ్యోతికి కళ్ళు వచ్చిన వేలాది మంది భక్తులకు ప్రసాద్ తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖండ జ్యోతిని వెలిగిస్తూ అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# హరహరా మహాదేవా శ్రీ నీలకంటేశ్వరా

## -జనసమూహం మధ్య మహా రథోత్సవం







**ఎమ్మిగనూరు. జనవరి 15 (ఆంధ్రపత్రిక):** కులాలకు అతీతంగా అందురు కలసి కట్టుగా హరహరా మహాదేవా శ్రీ నీలకంటేశ్వరా అంటూ భక్తులు నినాదాల సాగింది. బుధవారం పట్టణంలో శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర మహొత్సవం పురస్కరించుకుని తేరుబజార్ నందు అశేష జనసమూహం మధ్య మహా రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ముందుగా తేరుబజార్ నందు ఉదయం రథం ముందు పూజా కార్యక్రమాలు నిర్వహించడం అనంతరం దేవాదాయ వంశస్థులైన ధర్మ కర్త నీలం మురళి ధర్ దంపతులు వేద పండితులు హామం కార్యక్రమం నిర్వహించారు. గడిగె వారి ఇంటి నుంచి కుంభాన్ని తీసుకురావడం. పల్లకి లో ఉత్సవ మూర్తిని పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి రథంపైకి తీసుకెళ్లడం జరిగింది.గురవయ్య లు నృత్యాలు చేయడం ఎంతగానో ఆకట్టుకున్నాయి. అతిరథ మహారథులు రాజకీయ నాయకులు ఎంపి నాగరాజు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక . వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి. వైసీపీ పట్టణ అధ్యక్షులు నాగశేషప్ప. కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి. మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. సుమారుగా నెల రోజులుగా జరుగుతున్న జాతర ఉత్సవాలకు తెలంగాణా. ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. డిఎస్పీ ఉపేంద్రబాబు. టౌన్. గ్రామీణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు వి. శ్రీనివాసులు. బివి. మధుసూధన్ రావు. టౌన్. గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సైఐ లు శ్రీనివాసులు. డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయ వంశస్థులు మాట్లాడుతూ మాచాని శివశంకర్ 300 సంవత్సరాలుగా సాగుతున్న మహా రథోత్సవం కుర్ని కులస్తులైన మాచాని వంశస్థులు నీలకంఠ ప్ప నాగరాజు. ఎద్దులింటి మాచాని నాగరాజు ఆధ్వర్యంలో గత 41 సంవత్సరాలుగా చూసి నేర్చుకున్న తూచీ తప్పకుండా పాత సాంప్రదాయాలు పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు వై. రుద్రగౌడ్. మున్సిపల్ చైర్మన్ రఘు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి. తాహశీల్దార్ శేషఫణి. దేవాలయ వంశస్థులు మాచాని శివశంకర్. మాచాని శ్రీకాంత్. దేవాదాయ శాఖ అధికారులు రాం ప్రసాద్. శివకేశవులు. ఆచారి.

# ఘనంగా మంత్రి సవితమ్మ జన్మదిన వేడుకలు

## -ప్రతి ఏటా అనాధ ఆశ్రమంలోనే మంత్రి జన్మదిన వేడుకలు





**హిందూపురం, జనవరి 15 ( ఆంధ్రపత్రిక ) :** హిందూపురం పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సదన్ అనాధాశ్రమంలోని విద్యార్థులు మధ్య రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మంత్రి విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేసి యూనిఫామ్ అందజేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కష్టపడి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సత్యసాయి బాబా చూపించిన ఆధ్యాత్మిక, సేవా మార్గం మనందరికీ ఆచరణీయం, ప్రతి ఏటా నా జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సత్యసాయిబాబా యొక్క ఆశీస్సులు ఉండాలని అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అల్పాహారం తీసుకున్నారు. ఆశ్రమ అభివృద్ధికై నిర్వాహకులకు రూ. 2,00,116 రూపాయలు చెక్కును మంత్రి సవితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో మారుతి, ఎస్.ఎన్.గోవింద్ రెడ్డి, నెట్టప్ప,బాలాజీ, పరిమళతో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**మైదుకూరు,జనవరి,15:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు.బుధవారం మైదుకూరు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18న మైదుకూరు కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారుచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.తొలుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి సభా వేదిక ప్రాంగణం, హెలిపాడ్, డంపు యార్డ్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యతించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు. జనవరి 15 (ఆంధ్రపత్రిక):** రాజకీయంగా ఎదగాలన్నా ఉన్నత పదవులు పొందాలన్నా జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం అని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఫ్రెండ్లీ జర్నలిస్టుల టెన్నిస్ వాలీబాల్ ఫైనల్ పోటిలు షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బివి. జయ నాగేశ్వర రెడ్డి. పట్టణ. రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు. మధుసూదన్ రావు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి. పట్టణ ఎస్సైఐ నాయక్ లు హాజరయ్యారు. అనంతరం పోటిల్లో గెలుపొందిన హంటింగ్ గాయ్స్ జట్టు కు షీల్డ్ అందించారు. రన్నర్ గా నిలిచిన రెబల్ జట్టు కు షీల్డ్ అందించారు. బెస్ట్ ప్లేయర్. వాలి బాల్ పోటిల్లో పాల్గొన్న ఆరు జట్టు సభ్యులకు షీల్డ్ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే జర్నలిస్టుల పత్రిక క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ పాత్రికేయులదరికి టిడ్కో గృహాలు ఇస్తామన్నారు. జర్నలిస్టులు ఒత్తిడిని పక్కనపెట్టి క్రీడల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. టెన్నిస్ బాల్ తో వాలీబాల్ ఆట ఎంతో సులభం కాదని బాల్ చిన్నది అయినప్పటికీ గురితో ఆడాల్సిన ఆట అన్నారు. నీతివంతమైన కూడుకున్న పాత్రికేయ రంగంలో మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఆడడం చాలా అవసరమన్నారు. 2013లో ఎమ్మిగనూరులో తాను అడుగుపెట్టినప్పుడు నా తండ్రి మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డికి పాత్రికేయులు ఎంతో ఆత్మీయ అనుబంధంతో ఉండేవారన్నారు. అలాంటి అనుబంధం నా దగ్గర కూడా ఎప్పటికీ ఉంటుందన్నారు. 2014లో తాను ఒంటరిగా ఉన్నప్పుడు పాత్రికేయులు కొంతమంది కనిపించకుండా కొంతమంది కనిపించి నా కోసం నిలబడిన ప్రధాన పాత్ర పాత్రికేయులదే అన్నారు. వ్యవస్థలో చెడు మంచి ఉంటుంది కానీ రాసిన ప్రతి మాట, విమర్శించిన అక్షరం నేను ఎప్పటికీ చెడుగా తీసుకోనని స్పష్టం చేశారు. నిజాలు నిగ్గు తెల్చే శక్తి ఉన్న పాత్రికేయులు అన్నారు. తాను 2014-19 లో ఎమ్మెల్యే ఉన్న సమయంలో ఎమ్మిగనూరులో పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు 12 సెంట్లు స్థలాన్ని ఇచ్చానని గుర్తు చేశారు, మళ్లీ త్వరలోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి ఆవిష్కరణకు మీ ముందుకు వస్తానన్నారు. పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి స్థలాలు ఉంటే ఇంటి పట్టాలిస్తామని లేదంటే టిడ్కో గృహాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నేను చేసే అభివృద్ధి కార్యక్రమాలకు రంగులు అక్షరమాలతో నిలబెట్టే వ్యక్తులు మీరే అన్నారు. పాత్రికేయులు అందరూ సరి సంబంధంతో చూస్తామన్నారు., ఏ కష్టం వచ్చినా తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యం చూడడం సంతోషకరంగా ఉందన్నారు, పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు గంట పాటు వ్యాయామంతో పాటు నడక చాలా అవసరం అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి క్రీడలతో పాత్రికేయులు ముందుకెళ్లాలని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల సంఘాల నాయకులు, బి. శ్రీనివాస నాయుడు. ఫారుక్. రజాక్. టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వెండి వక్ష స్థల లక్ష్మీదేవి అమ్మవారు విరాళం



**సోమల, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సోమల మండలం ఆవులపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెండి తో చేసిన వక్ష స్థల లక్ష్మీదేవి అమ్మవారిని పెద్ద ఉప్పరపల్లి కి చెందిన కూరపాటి వెంకట రామ గోపాల్, సరస్వతమ్మ,వెంకట రెడ్డి ప్రసాద్,రజనిమరియు కుటుంబ సభ్యులు విరాళంగా అందజేశారు. అమ్మవారి వెండి విగ్రహం దాదాపు 33 వేల 816 రూపాయలు విలువ చేస్తుందని వారు తెలిపారు. ఆలయంలోని మూల విరాట్ వక్షస్థలంపై ఉన్న లక్ష్మీదేవి అమ్మవారి కి వెండి లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాన్ని అలంకరించనున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గోపి స్వామికి అమ్మవారి వెండి విగ్రహాన్ని అందజేశారు.

## సోమలలో ఘనంగా కనుమ పండుగ



**సోమల, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో మూడు రోజులపాటు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన సోమలలో తిరుపతి రోడ్డులో కాటమరాజు ఆలయం వద్ద చిట్లా కుప్పను పేర్చి పూజలు నిర్వహించి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చిట్లకుప్పను వెలిగించారు. గ్రామంలోని రైతులు తమ పశు సంపదను అందంగా అలంకరించి చిట్లాకుప్ప వద్దకు తీసుకువచ్చి వెలిగించిన చిట్లకుప్ప చుట్టూ ప్రదక్షిణలను చేయించారు. వేడుకను తిలకించడానికి గ్రామంలోని మహిళలు చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఆవుల పల్లెలో ఘనంగా పశువుల పండుగ వేడుకలు



**సోమల, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సోమల మండలం ఆవుల పల్లె గ్రామంలో పశువుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పశువుల పందాలను, జల్లికట్టు నిర్వహించారు. కోడెగిత్తల కొమ్ములకు అలంకరణ చేసి బరిలోకి దింపారు. యువకులు ఉత్సాహంగా కోడెగిత్తలను పట్టుకునేందుకు ఉరకలేశారు. పలువురికి కోడిగిత్తలను పట్టుకునే సందర్భంలో స్వల్ప గాయాలు కాగా జల్లికట్టు ప్రశాంతంగా నిర్వహించారు. బుధవారం కనుమ పండుగ సందర్భంగా గ్రామంలో చిట్లకుప్పను వెలిగించి పశువు సంపదను చిట్లకుప్ప చుట్టూ తిప్పారు. కార్యక్రమంలో పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మ గారి పల్లి, పేటూరు, ఆవులపల్లి, నంజంపేట పంచాయతీల నుండి అధిక సంఖ్యలో జల్లికట్టు తిలకించేందుకు హాజరయ్యారు.

## జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక):** టిడిపి మండల మాజీ కన్వీనర్ మల్లంగి భాస్కర్ రెడ్డి సోదరుడు మల్లంగి ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. మండలంలోని గిడ్డంగివారిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి మృతి చెంది 30 ఏళ్ల సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం, కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత ఆర్వీ రమేష్, మల్లంగి గోపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సంక్రాంతి వేడుకలు

### - పాల్గొన్న డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక):** స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో మకర సంక్రాంతి వేడుకలను ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కుమార్తె మాధురి రెడ్డి, డాక్టర్ రంగయ్యలు హాజరయ్యారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఏ సహాయ సహకారాలు లేనప్పటికి గత 28 ఏళ్ల తరబడి నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య అనాధ వృద్ధాశ్రమాన్ని నడపడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, నాగరాజు, వెంకటేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మపల్లిలో సంక్రాంతి సంబరాలు



**సోమల,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సోమల మండలం లో సంక్రాతి పండుగ పురస్కరించుకొని యువత మరియు గ్రామస్తులు ఆటల పోటీలు ను నిర్వహిస్తూ భవిష్యత్తు తరాలు వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో నంజంపేట కు చెందిన ఓ. సి. ఎస్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో గత వారం రోజులు ముందు క్రికెట్ అభిమానులు సంక్రాతి సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న ట్లు ఆర్గనైజేషన్ వారు మండలం తెలిపారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే వారు రూ. ఐదు వేలు చెల్లించి ఆటలో పాల్గొనాలని ప్రకటించారు. ఈ టోర్నమెంట్ లో దాదాపు 19 టీములు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం బుధవారం కనుమ సంక్రాతి సందర్భంగా ఫైనల్ మ్యాచ్ ను ప్రారంబించారు. ఈ రోజు జరిగిన ఆటలో విన్నర్ స్ గా ఆర్. ఆర్. ఆర్.టీమ్ గెలుపొందిన దని తెలిపారు. అలాగే కమ్మపల్లి కింగ్స్ రన్నర్ స్ గా గెలుపు సాధించారు. ఈ కార్యక్రమం లో చదల్ల కు చెందిన జనసేన నాయకులు డా. వే ణు గోపాల్ రెడ్డి మొదటి బహుమతి ని రూ. 30000/:లును ట్రస్ట్ తరపున .అలాగే రెండవ బాహుమతి నంజంపేట క్రికెట్ ఆర్గనైజేషన్ తరపున రూ..20000/:లు ను కూటమి నాయకులు అష్ రఫ్ ద్వారా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో అస్లాం, మురళి, శ్రీనివాసులు,, అబ్బు, పృథ్వి, హరీష్, రవి గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..



**సోమల,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సోమల మండలం నంజంపేట హై స్కూల్ లో 1998-99 సంవత్సరంలో 10వ తరగతి కి చెందిన విద్యార్థులు బుధవారం ఆత్మీయ కలయిక తో ఆనందం పొందారు . ఈ క్రమంలో భాగంగా అందరు శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారిని దర్శించుకొన్నారు.అనంతరం అమ్మవారి , తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అందరూ ఒక చోట కలసి సమాజ సేవలో తమ వంతు పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో తమ యొక్క చిన్ననాటి మధురమైన స్మృతులు ను,జ్ఞాపకాలును నెమరు వేసుకొంటూ ఆనందించారు.

## చౌడేశ్వరి అమ్మవారి శత జ్యోతుల మహెూత్సవంలో పరిటాల శ్రీరామ్

**ధర్మవరంలో వైభవంగా జ్యోతుల ఉత్సవం- పట్టణంలోని అన్ని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాల్ని దర్శించుకున్న శ్రీరామ్- స్వయంగా జ్యోతులు ఎత్తికొని ఊరేగింపులో పాల్గొన్న శ్రీరామ్**





**ధర్మవరం. జనవరి 15 ( అంధ్రపత్రిక ):** ధర్మవరంలో అశేష భక్త జనసందోహం నడుమ చౌడేశ్వరి అమ్మవారి శత జ్యోతుల మహెూత్సవంలో తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. మంగళ, బుధవారాల్లో పట్టణంలో జ్యోతుల ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని 29వ వార్డులోని వజ్ర చౌడేశ్వరి అమ్మవారు, 24వ వార్డులోని స్వర్ణకళ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 21వ వార్డులోని దివ్య చౌడేశ్వరి దేవి అమ్మవారు కట్ట, 16వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం,17వ వార్డులోని విజయ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 5వ వార్డులోని విజయ చౌడేశ్వరి దేవాలయం, 7వ వార్డులోని అభయ చౌడేశ్వరి అమ్మవారు దేవాలయం, 3వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 17వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 39వ వార్డులోని చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 35వ వార్డులోని రాజ్యలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 19వ వార్డులోని మహాలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి కట్ట, 15వ వార్డులోని శాంతకళా దేవి అమ్మవారి దేవాలయాల్లో ఆయన ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున ఆయన అమ్మవారిని దర్శించుకుని స్వయంగా జ్యోతులు ఎత్తారు. పట్టణంలో జరిగిన జ్యోతుల ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. తలపై జ్యోతులు పెట్టుకుని.. అమ్మవారిని కీర్తిస్తూ.. నృత్యాలు చేస్తూ సాగిన ఈ ఊరేగింపు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిమహెూత్సవాన్ని శ్రీరామ్ తిలకించారు. అమ్మవారి జ్యోతుల ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలోని చేనేతలకు అంతా మంచి జరిగేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా కనుమ సంబరాలు



**పలమనేరులో కనుమ సంభరాలు బుధవారం ఘనంగా జరిగాయి. పెద్దపంజాని మండలం కెలవాతిలో జరిగిన కనుమ వేడుకలలో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తమ కుటుంబీకులతో కలసి పాల్గొన్నారు.అనంతరం గ్రామస్థులతో కలసి గోపూజ నిర్వ హించారు.ఈ సందర్బంగా గ్రామస్తులు సాంప్రదాయ ప్రకారం గ్రామ పురవీధులలో గోవులను ఊరేగించారు.ఈ కార్యక్రమంలో శ్రీనాథరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.అప్పుడు చెప్పాం... ఇప్పుడు చేసి చూపుతున్నాం2 ఆగిన అభివృద్ధి పనులన్నింటికి కూటమి ప్రభుత్వంతో తిరిగి మహర్దశఆరు నెలలలో జరిగిన అభివృద్ధిపై విలేకరులతో ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**పలమనేరు, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల సమయంలో చెప్పిన పనులన్నింటినీ ఇప్పుడు చేసి చూపిస్తున్నామని పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పెద్ద పంజాని మండలంలోని తమ స్వగ్రామం కెలవాతిలో మకర సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై వివరించారు.నియోజకవర్గంలో ఇప్పటిదాకా రూ.13 కోట్ల సిసి రోడ్లు,10 కోట్లతో లింక్ రోడ్లు, ఈఏపి ద్వారా 132 కోట్లతో117 పనులు చేపట్టినట్లు తెలిపారు.ఇక రూ.29.09 కోట్లతో కౌండిన్య పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్స్, 6.92 కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ హల్స్....రూ.1.90 కోట్లతో జగజ్జీవన్ రామ్ భవనం, గంగన్న శిరస్సు స్టేజ్ -1 క్లియరేన్స్ కొరకు రూ.9.32 కోట్లు,గంగన్న శిరస్సు స్టేజ్ -2 క్లియరేన్స్ కోసం 27 కోట్లు.... లోవొల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు 45 కోట్లతో సబ్ స్టేషన్ల ఏర్పాటు, పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ కొరకు రూ.11 కోట్లు, 33 ఎకరాల్లో మోడల్ అగ్రికల్చర్ మార్కెట్ ఏర్పాటు.... కుంకీ ఏనుగుల ప్రాజెక్ట్, రూ.5.80 కోట్లతో టౌన్ హాల్ ఏర్పాటు,22 కోట్లతో ఎస్టి పి ప్లాంట్ ఏర్పాటు.... బీసీ బాలికల రెసిడెన్సియల్ రూ.17 కోట్లు, మైనారిటీ బాలికల రెసిడెన్సీయల్ కాలేజ్ రూ.15 కోట్లు, వి. కోటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు,రూ.22.65 కోట్లతో కైగల్ ప్రాజెక్ట్, రూ 9 కోట్లతో కోల్డ్ స్టోరేజి మరియు సిప్ (క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్) ద్వారా 110 కోట్లతో పట్టణంలో పూర్తి స్థాయిలో రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు తిరిగి పంపడం జరిగిందని తెలియజేశారు. అంచలంచలుగా పలమనేరు నియోజకవర్గ అభివృద్ధిని చేపట్టి గతంలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పలమనేరు నియోజకవర్గ పాత్రికేయ సోదరులతో పాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు డిఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఎంపీమిధున్ రెడ్డి



**పలమనేరు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** పలమనేరులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలుసుకున్న పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ .2024 సాధారణ ఎన్నికల అనంతరం పుంగనూరులో జరిగిన అల్లర్లకు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మీద నమోదైన అక్రమ కేసులో భాగంగా కొన్ని షరత్తులతో కూడిన బెయిల్ మంజూరైన విషయం అందరికి విదితమే,అందులో భాగంగా బుధవారం పలమనేరు డీఎస్పీ కార్యాలయానికి సంతకాలు చెయ్యడానికి హాజరైన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పలమనేరు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆయనను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, గణేష్ యాదవ్, చెంగారెడ్డి, ఎస్ కే ఎస్ జాఫర్, నరేష్, హేమంత్ యాదవ్,ముజ్జు, హైదర్, శశిధర్, కౌన్సిలర్ నాగరాజ్ పాల్గొన్నారు.

# వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షులుగా కొణతం చంద్రశేఖర్



**ఐరాల ,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల అనంతరం వైసీపీ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీలను ప్రక్షాళన చేస్తున్నారు . ఇందులో భాగంగా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉంటున్న చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలానికి చెందిన కొణతం చంద్రశేఖర్ ని ఉమ్మడి చిత్తూరు జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన శ్రీ జగన్ మోహన్ రెడ్డి కి , శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి , శ్రీ మిథున్ రెడ్డి కి, శ్రీ కరుణాకర్ రెడ్డి కి, ప్రత్యేకంగా తోడ్పాటునందించిన పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జి డా,, శ్రీ సునీల్ కుమార్ కి ,ఐరాల మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి కి, పార్టీ పెద్దలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై వైసిపి పార్టీ పెట్టిన నమ్మకాన్ని కాపాడుకుంటూ , ప్రజల పక్షాన మరియు దివ్యాంగుల పక్షాన నిలబడుతూ, దివ్యాంగుల సమస్యలపై పోరాడతానని ఆయన అన్నారు.

## మద్యం మత్తులో మామ పై అల్లుడు దాడి.. అదుపులోకి అల్లుడు..





**సోమల. జనవరి 15,(ఆంధ్రపత్రిక):** సోమల మండలం సోమల గ్రామం డిద్దివారి పల్లి లో బుధవారం మద్యం మత్తులో వరుసకు మామ ఐన వెంకటరమణ s/o.. వెంకటేష్ ను సుబ్రహ్మణ్యం వేట కొడవలి తో దాడి చేసిన ఘటన చోటు చేసుకొంది.వివరాలలోకి వెళితే సంక్రాతి పండుగ సందర్భం గా సంతోషం గా బందు వర్గాల లో మహిళ లు గడుపుతున్న సందర్భం. ఇదిలా ఉండగా సుబ్రహ్మణ్యం భార్య లక్ష్మి తో మద్యం త్రాగి గొడవలు పడుతున్న సంఘటన. ఈ క్రమంలో లక్ష్మి చిన్నాన్న వెంకట రమణ వారి వద్ద కు వచ్చి ఎందుకు నువ్వు నా కూతురు తో పండుగ వేల గొడవలు చేసుకొంటే ఎలా అని ఒక దెబ్బ చేతి తో కొట్టడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అంతటితో గొడవ సద్దు మణిగి వారి వారి దారిలో వెళ్లరని చుట్టు ప్రక్కల వారు తెలిపారు. అనంతరం కొంత సేపటికి నన్నే కొడతావా అని ఇంట్లో నుండి కొడవలి తీసుకొని వెళ్లి ఎక్కడో దూరంగా ఉన్న వంకటరమణ (భీముడు )ఉన్న చోటికి వెనుక వైపు వెళ్లి తల పై, వీపు ప్రక్కన దాడి చేసారని చుట్టు ప్రక్కల వారి సమాచారం. చుట్టు ప్రక్కల వారు వెంటనే వెంకటరమణ ను సోమల ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. అక్కడ వైద్యులు ప్రధమ చికిత్స ను అందించారు. మెరుగైన వైద్యం కోసం పీలేరు ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. ఈ ఘటన సమాచారం ను స్థానికులు పోలీసులు కు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సుబ్రహ్మణ్యం ను అదుపులో కి తీసుకొని విచారణ చేస్తున్నట్లు స్టేషన్ ఇంచార్జి మోహన్ రామ్ తెలిపారు. ఈ క్రమంలో మాకు ఎలాంటి ఫిర్యాదుఅందలేదని తెలిపారు.

# ఘనంగా బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు



**హిందూపురం, జనవరి 15 ( ఆంధ్రపత్రిక ):** బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి 68వ జన్మదిన వేడుకలను బిఎస్పీ పార్టీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా బిఎస్పీ పార్టీ నాయకులు బాబాసాహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం బెహన్ జీ మాయావతి జన్మదినోత్సవం పురస్కరించుకుని బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత శక్తి వంతురాలు మాయావతి అని, పేద వర్గాలకు ఆమె సంక్షేమ కార్యక్రమాలతో పాటు బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు రాజ్యాధికారం రుచి చూపించిన ఏకైక వ్యక్తి మాయావతి అన్నారు.అనంతరంబిఎస్పీ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకొని అనంతరం జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, కొల్ల కుంట నాగరాజు, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, హిందూపురం పార్లమెంట్ ఇన్చార్జీ, జిల్లా కోశాధికారి హరికుమార్, నియోజకవర్గం కన్వీనర్ చౌళూరు రామాంజనేయులు,నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, ప్రధాన కార్యదర్శి సడ్లపల్లి నారాయణ, సీనియర్ బిఎస్పీ నాయకులు పెన్నయ్య, నరసింహప్ప,శ్రీనివాసులు, దాసరి ఈశ్వరయ్య, మౌలాలి, పల్లా నరసింహలు, మహిళా నాయకురాలు షంషాద్,బండారు లక్ష్మీనారాయణ, మేళాపుర్ క్రిష్ణప్ప, బాలం గంగాధర్ ,తిమ్మప్ప ,సుబ్బ న్న, ఆది, అంజనమూర్తి, గంగాధరప్ప, రాము, కె. నరసింహ మూర్తి, అంజనప్ప,ఈశ్వరప్ప, సుబ్బన్న,రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## సి.బెళగల్ మండలంలో ఘనంగా పవనన్న సంక్రాంతి సంబరాలు



**సి.బెళగల్ జనవరి 15 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కనుమ సందర్భంగా సి.బెళగల్ మండలంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్, అతని సతీమణి సరిత రెడ్డి పాల్గొన్నారు.వారికి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.మండలంలోని ప్రజలు ముగ్గుల పోటీలలో పాల్గొని అందమైన ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 10016 రూపాయలు . రెండవ బహుమతి 5016 రూపాయలు మూడవ బహుమతిగా 3016 రూపాయలు బహుమతిగా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మండల జనసేన నాయకులు ఫారుక్ భాష, కొత్తకోట మహబూబ్ బాషా , సి.బెళగల్ మండల నాయకులు దస్తగిరి, వెల్డింగ్ అహ్మద్ భాష, పోలకల యువరాజు తదితరులు పాల్గొని ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వృద్ధాశ్రమంలో సంక్రాంతి సంబరాలు.



**గూడూరు,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని శ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో రాజనేని రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సంక్రాతి సంబరాల్లో భాగంగా వృద్ధాశ్రంలో ఉన్న వృద్దులకు ట్రస్ట్ వ్యస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో సంక్రాతి కానుకగా బట్టలు,భోజనాలు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక సహాయక వ్యవస్థాపకులు శిరీషమ్మ, రామయ్యా నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు,బాబు, భాస్కర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



**గూడూరు,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాయావతి జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు బి ఎస్ పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్సిరాం అడుగుజాడల్లో మాయావతి నడుస్తూ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆమె అనుసరించారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆమె ప్రధాన మంత్రి పీఠాన్ని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సుధాకర్ , రాజు , మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవాల అపద్బాంధు అమ్మఒడి ట్రస్ట్



**బంగారుపాళ్యం,జనవరి 15(ఆంధ్రపత్రిక):** అలుపెరగని అమ్మఒడి ట్రస్ట్.ఎండ లేదు,వాన లేదు,పండుగలు ఏమైనా గానీ అనాధలకు మరియు అనాధ శవం ఉందంటే చాలు,అంత్యక్రియలు చేస్తారు,అనాధలు ఉన్నారంటే, తీసుకొచ్చి, హాస్పటల్లో చేర్పించి మెరుగైన చికిత్స చేసి, వారి కుటుంబాలకు చేర్చడం,ఎవరు లేకపోతే ఆశ్రమంలో ఉంచుకోవడం చేస్తున్నారు.సంక్రాంతి పండగరోజు దేవరాజులు వయసు 65,సం,అనే వ్యక్తి చిత్తూరులో ఒక టీ షాప్ లో పని చేసుకుంటూ జీవనం చేసుకుంటూ గడపేవాడు.అనారోగ్య కారణంగా చనిపోవడంతో అమ్మఒడికి సమాచారం ఇవ్వగా వెంటనే అమ్మఒడి బృందం,చెరుకూరి పద్మనాభ నాయుడు, మదుబాబు(12వ వార్డు కార్పొరేటర్)లయన్ మల్లి ఆచారి,టెస్లా ప్రకాష్, చండీప్రభా,అరగొండ శివా,హుస్సేన్,మదు ఆచారి, వాసుదేవన్, టీ షాప్ ఓనర్,భాషా, ఫ్రెండ్స్ సంప్రదాయ పద్దతిలో అతనికి అంత్యక్రియలు చేశారు.

## డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ వైసీపీకి రాజీనామా



**పలమనేరు, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** గంగవరం మండలంలోని డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ కార్యాల యంలో బుధ వారం సాయంకాలం విలేకరుల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్న ట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పలమనేరు నియోజకవర్గంలో ఆయన కంటూ ఒక సామాజిక వర్గం తోపాటు అందరినీ కలుపుకుపోయే మంచితనం ఉన్నది. ప్రతి పల్లె పట్టణ ప్రాంతాలలో ఆయన అభిమానులు ఉన్నారు. ప్రధానంగా మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడుగా పేరు ఉంది. ఆయన త్వరలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనాప్పటికీ తాను జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయన జనసేన పార్టీ లో చేరితే ఆయన వెంట నడవడానికి పలమనేరు నియోజకవర్గంలో చాలామంది ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ వైసీపీకి బిగ్ షాక్ తగిలినట్లేనని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మానవ జీవితంలో పండుగలు అంతర్భాగం

- గాలిపటం ఎగరేసిన తులసిరెడ్డి



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక) :** పండుగలు మానవ జీవితంలో అంతర్భాగమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన గాలిపటం ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు.. మనుషుల మధ్య అనుబంధం, అప్యాయత, అనురాగం పెంచడంలో పండుగలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలిపారు. తులసిరెడ్డి కుమార్తె మాధురి రెడ్డి, నాయకులు రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రాజా, వేమయ్య, సుబ్బరాయుడు, బద్రీ, వెంకటేష్, రాజు, బాషా, రవి, రమణ, నాగరాజు, నాగార్జున, ప్రసాద్, వెంకటస్వామి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ముగ్గుల పోటీలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు - విజేతలకు నగదు బహుమతులు



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక):** స్థానిక బలిజ సంఘం వీధిలోని శ్రీగౌరిదేవి ఆలయం వద్ద బలిజ సంఘం అధ్యక్షులు ఎన్.కుళాయప్ప, కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటిలు అలరించాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రంగు రంగుల హరివిల్లులతో ముగ్గులు వేశారు. మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, కుమార్తె మాధురి, చైతన్యలక్ష్మీ, ప్రవీణ, సుప్రజ, సరస్వతమ్మ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వైకాపా నేత ఆర్.వేణుగోపాల్ నగదు బహుమతిని అందజేశారు. బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు కె.రెడ్డ య్య, సభ్యులు రాజ్ కుమార్, సిద్దారెడ్డి, మారుతి, రాజారాం, సుబ్ర మణ్య ం, రవి, రమేష్, హరి, కృష్ణ, సుబ్బరాయుడు, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతిని సంబరంగా జరుపుకోవాలి

- టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పి జయరామిరెడ్డి
- బండలాగుడు పోటిల్లో విజేతలకు బహుమతి



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండుగని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన వాతావరణంలో సంబరంగా జరుపుకోవాలని తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్పి జయరామిరెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని చింతలమడుగుపల్లి గ్రామంలో చిన్న ఓబుల్ రెడ్డి, రామాంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టిన ఎద్దులతో బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి డి.సుధాకర్, ద్వితీయ బహుమతి కె.వెంకటరమణ, తృతీయ బహుమతి కె.శివ కైవసం చేసుకున్నారు.

# కడప నగరం 23వ డివిజన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కడప ఎంఎల్ఏ



**కడప బ్యూరో జనవరి,15 (ఆంధ్రపత్రిక):** కడప నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు,సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలను మంగళవారం ఉదయం ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ తో కలిసి 23వ డివిజన్ నాగరాజు పేటలో డివిజన్ రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు.డివిజన్ లో పలు ప్రాంతాల్లో సానిటరీ కార్యక్రమాలు జరుగుతున్న తీరు,రోడ్ ఎన్క్రోచమెంట్ లు ఏమైనా జరుగుతున్నాయో, ప్రజలకు పెన్షన్లు అందుతున్న తీరు స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు పలు సమస్యలకు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్,రవితేజ, బాల,వెంకటసుబ్బయ్య, రమణ,అనిల్,అశోక్, షబ్బీర, శిరీష,లీలా మరియు తదితరులు పాల్గొన్నారు.

# సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**వేంపల్లె, జనవరి 15(ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం ప్రారంభమం నైపథ్యంలో ఉత్సవాలకు సర్పంచ్ తో పాటు తన సోదరుడు ఆర్.వేణుగోపాల్ సహాయ సహకారాలు అందజేసినట్లు ఆలయ అర్చకుడు అచ్యుత్ నారాయణ తెలిపారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.

# మాజీ ఆర్జేడి రాఘవరెడ్డిపై చర్యల్లో జాప్యం

-విద్యాశాఖ మంత్రి ప్రకటనపై నీలి నీడలు



**కడప బ్యూరో జనవరి,15 (ఆంధ్రపత్రిక):** కడప జిల్లాలో విద్యాశాఖ అధికారిగా, ఆర్జేడి గా పనిచేసిన కాలంలో వై.రాఘవరెడ్డి పాల్పడిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.రాఘవరెడ్డి అక్రమాలపై 45 రోజుల లోపల చర్యలు తీసుకుంటామని శాసనమండలి సాక్షిగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై నీలి నీడలు అలుముకున్నాయి. వివరాల్లోనికి వెళితే 2023 ఏప్రిల్ మాసంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వై.రాఘవరెడ్డి, ఆనతి కాలంలోనే ఆర్జేడిగా పదోన్నతి పొంది ఇదే జిల్లాలో కొనసాగారు. ఆ సమయంలో భారీగా అవినీతి,అక్రమాలకు పాల్పడడంతోపాటు తన అవినీతి,అక్రమాలపై ప్రశ్నించిన వారిపైన కక్షగట్టి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు అక్రమ సస్పెన్షన్లకు పాల్పడ్డారు. ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి,భారీగా ముడుపులు అందుకున్నారని పలు ఉపాధ్యాయ,విద్యార్థి సంఘాలు ఆరోపించడంతోపాటు ఆందోళన సైతం చేపట్టాయి.అయితే ఆర్జేడి రాఘవ రెడ్డికి రాజకీయ అండ దండలు పుష్కలంగా ఉండడంతో ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేవు. ఉపాధ్యాయ సంఘాల ఆరోపణల మేరకు అప్పటి ఆర్జేడి వెంకట కృష్ణారెడ్డి విచారణ చేపట్టినా నామమాత్రంగా నైనా చర్యలు తీసుకున్న పరిస్థితులు లేవు. దీంతోపాటు రాఘవరెడ్డి అప్పట్లో జరిగిన శాసనమండలి ఎన్నికలలో అప్పటి వైసిపి ప్రభుత్వం పోటీలో నిలిపిన అభ్యర్థులకు ప్రత్యక్షంగా సహకారం అందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనలపై ఉపాధ్యాయ సంఘాలతో పాటు, అధికార పార్టీ అభ్యర్థి పై గెలుపొందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిఇఓ అవినీతి, అక్రమాలపై జిల్లా కలెక్టర్ తో పాటు గవర్నర్ కు సైతం ఫిర్యాదు చేశారు. అప్పట్లో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్సీ డిఈఓపై ఫిర్యాదు చేయడంతో,ఈ వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అప్పటి వైసీపీ ప్రభుత్వం డీఈఓపై ఉన్న ఫిర్యాదును తొక్కి పట్టి ఇదే జిల్లాలో ఆర్జేడిగా పదోన్నతి కల్పించింది. ఆ తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మరో మారు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై విచారణ చేయించిన విద్యాశాఖ మంత్రి , ఆర్జేడి రాఘవరెడ్డిని ప్రభుత్వా నికి సరెండర్ చేస్తూ ఆరోపణలపై విచారణాధికారిని నియమించారు.ఆ మేరకు గత ఏడాది జూలై 18, 19 తేదీలలో రాష్ట్ర అధికారులు కడపలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో పలు ఆరోపణలు నిరూపితమయ్యాయి. తర్వాత రాఘవరెడ్డికి జవహర్ భవన్ డైరెక్టర్ గా విధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో గత నవంబర్ మాసంలో జరిగిన శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో రాఘవరెడ్డి అవినీతి అక్రమాలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని మరో మారు కోరారు. ఎమ్మెల్సీ ఆరోపణలపై శాసనమండలిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వివరణ ఇస్తూ, రాఘవరెడ్డి పై ఇప్పటికే చేపట్టిన విచారణలో ఆరోపణలు నిరూపితమయ్యాయని, 45 రోజుల్లోగా ఆయనపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.విద్యాశాఖ మంత్రి శాసనమండలిలో చేసిన ప్రకటనపై పలు ఉపాధ్యాయ,విద్యార్థి సంఘాలు హర్షాన్ని వెలిబుచ్చాయి. అయితే విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చి రెండు నెలలు వైఫల్యం చెందిందనే ఆరోపణలు ఉపాధ్యాయ సంఘాల నుండి వినవస్తున్నాయి.సాక్షాత్తు శాసనమండలిలో విద్యాశాఖ మంత్రి చేసిన ప్రకటనకే దిక్కు లేకపోతే ఎలా అని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారిగా కాకుండా రాజకీయ నాయకునిగా వైసీపీ ప్రభుత్వంతో అంట కాగిన అధికారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

# వైయస్సార్ ఆడిటోరియంకు తక్షణమే ఓపెన్ టెండర్లు పిలివాలి



**కడప బ్యూరో జనవరి,15 (ఆంధ్రపత్రిక):** కడప నగరాభివృద్ధి కోసం అధికార ప్రతిపక్ష పార్టీలా నాయకులు బేషజాలకు పోకుండా పనులపైన దృష్టి సారించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా విజ్ఞప్తి చేస్తారు.బుధవారం స్థానిక హెచిమిన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ వైయస్సార్ ఆడిటోరియం ఓపెన్ టెండర్లలో గత సంవత్సరం నామినేషన్ డబ్బుల కన్నా అదనంగా రెండు లక్షల రూపాయలు ఎక్కువ టెండర్ వేసిన నగరపాలక స్టాండింగ్ కమిటీ టెండర్ రద్దు చేయడం వెనుక ఏమి ప్రయోజనం దాగి ఉందో బహిర్గతం చేయాలన్నారు. గత సంవత్సరం మున్సిపల్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ వ్యవహారంలో కూడా రెండు మూడు సార్లు టెండర్లు పిలిచి రద్దు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు.15వ ఆర్థిక సంఘం నిధులకు తక్షణమే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారము 25 సంవత్సరాల నిండిన మున్సిపల్ కాంప్లెక్స్ గదుల బాడుగల్ పైన ఓపెన్ టెండర్లు పిలిచి ఆదాయం పెంచుకోవాలన్నారు.నిత్యం తాగునీటికై ఇబ్బందులు పడే నగర ప్రజలు దాహార్తి తీర్చేందుకు అమృత్ స్కీం నిధులు పది సంవత్సరాలు పనులు ప్రగతి పైన విజిలెన్స్ అధికారుల తనికి నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే.లింగన్న పాల్గొన్నారు.

# అట్లూరు సహకార సంఘం పదవి ఎవరికి...?

పదవి కోసం నందగోపాల్ రెడ్డి అభిమానుల ప్రయత్నాలు



**అట్లూరు జనవరి,15 (ఆంధ్రపత్రిక):** బద్వేలు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో కీలక నాయకుడుగా ఉన్న అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన బోవిల్ల నందగోపాల్ రెడ్డికి అట్లూరు సహకార సంఘం అధ్యక్ష పదవి ఇవ్వాలనే అంశాన్ని ఆయన అభిమానులు తెరమీదకి తెస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గంలోనే కాక జిల్లా స్థాయిలో కీలక నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది.గత వారం రోజుల క్రితం నందగోపాల్ ఆధ్వర్యంలో 5 గురుకి లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాలు చేసి తన సత్తా చాటారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాక ప్రతిపక్షంలో ఉన్న సమయంలోను ఎన్నికల సమయంలోనూ తమ వంతు సహకారాన్ని పార్టీకి అందిస్తూ వస్తున్నారు.పార్టీ అధిష్టానం దృష్టిలో ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి గా పోటీచేశారు.ప్రస్తుతం జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గా గుర్తింపు ఉంది. బోవిల్ల. నందగోపాల్ రెడ్డికి మంచి పదవి ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.అట్లూరు మండల సహకార సంఘం అధ్యక్ష పదవికి డిమాండ్ అధికంగా ఉంది.ఈ పదవి కోసం అనేకమంది నాయకులు పోటీ పడుతున్నారు.నాయకులు పార్టీ అధిష్టానం వద్ద తమ పలుకుబడిని ఉపయోగించి పదవి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వీరి ప్రయత్నాలు ఇలా ఉంటే సీనియర్ నాయకుడైన బోవిల్ల.నందగోపాల్ రెడ్డికి ఈ పదవి ఇవ్వడం పట్ల ఈయన కష్టానికి తగిన ఫలితం ఉంటుందని ఈయన అభిమానులు భావిస్తున్నారు.ఈయనకు ఈ పదవి ఇవ్వడం పట్ల పార్టీలో పెద్దగా విభేదాలు ఏవి ఉండవని ఎవరికిచ్చిన గ్రూపు ఏర్పడే ప్రమాదం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో ఆపద్బాంధవుడిగా పేరున్న నందగోపాల్ రెడ్డి పదవుల కోసం ఆశపడరని ఈయన సేవలను గుర్తించి అధిష్టానం పదవి అప్పగించాలని ఈయన అభిమానులు కోరుతున్నారు.పార్టీలో నందగోపాల్ రెడ్డికి ఉన్న పలుకుబడితో నామినేట్ పదవులు పొందడం పెద్ద కష్టమేమీ కాదు.కానీ అట్లూరు సహకార సంఘం అధ్యక్ష పదవి ఇవ్వటం వల్ల బద్వేలు నియోజకవర్గం లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఈయన వర్గీయులు అంటున్నారు. సహకార సంఘం అధ్యక్ష పదవికి నందగోపాల్ రెడ్డి పేరు తెరపైకి రావడంతో చర్చ మొదలైంది. అట్లూరు మండల రాజకీయాన్ని 40 సంవత్సరాలుగా తిరగరాస్తు వారు మద్దతి ఇచ్చిన వారిని గెలిపించుకుంటూ సీనియర్ రాజకీయ నాయకులుగా నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్న కుటుంబం కొండూరు బోవిల్ల కుటుంబమని మహారాజు నందగోపాల్ రెడ్డి వారి ముద్దుపేరు నందన్న ఆయనే బోవిల్ల.నందగోపాల్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి అధిష్టానం ఈయనకే ఈ పదవి ఇస్తుందా..? లేదా..? అనే దానిపై సర్వత్రా చర్చనీయాంశంగా ఉంది.

# సమస్యలు పరిష్కరిస్తానని హామీ

- ఆర్కే నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప ప్రతినిధి జనవరి 15(ఆంధ్రపత్రి):** నగరం శివారులోని నాలుగవ డివిజన్ ఆర్కే నగర్ ప్రాంతంలో పలు సమస్యలు ఉన్నాయని, త్వరగా పరిష్కరిం చాలని అక్కడి ప్రజలు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి నిర్వహించే గ్రీవెన్స్ డే లో తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం డివిజన్లో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనను నిర్వహించారు. ఇందులో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డితో పాటు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి, అక్కడి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అక్కడ అత్యంత అవసరం గల మురుగు కాలువలు, రోడ్లను త్వరతగతిన పూర్తి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మె ల్యే అధికా రులను ఆదేశించారు తమకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రాంతంలో పర్యటించి, తమ సమస్యలు విన్నందుకు అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బద్వేల్ మున్సిపాలిటీ చైర్మెన్ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**బద్వేల్ జనవరి 15 (ఆంధ్రపత్రిక):** ఈరోజు స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నందు ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజాగాపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్తా శ్రీరాములు మాజీ ఏపీఐఐసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో డిస్టిక్ సెక్రెటరీ తోట నాగేశ్వరరావు సీనియర్ నాయకులు ఏరియా కన్వీనర్ చెన్నకృష్ణ రెడ్డి 14 వార్డ్ ఇంఛార్జి మౌలాలి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు షఫీ 26 వార్డు కౌన్సిలర్ పుత్త మహేష్ 17వ వార్డు కౌన్సిలర్ సత్యనారాయణ 21 వార్డ్ కౌన్సిలర్ ఓబుల్ రెడ్డిక్లాస్ వన్ కాంట్రాక్టర్ వివేక్ రాజ రెడ్డి 30 వార్డు కన్వీనర్ జయరాం రెడ్డి కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంట్లో సిరులు నిండాలి..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో జనవరి,14 (ఆంధ్రపత్రిక):** ప్రతి గుమ్మంలో సంక్రాంతి లక్ష్మీ కొలువై ప్రతి కుటుంబంలో సంతోషాల సిరులను నింపి భోగభాగ్యాలను ప్రసాదించాలని జిల్లా కలెక్టర్ డి.శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి మకర సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు.హరిదాసుల సందళ్ళతో బంగ్లాలోకి వచ్చిన గంగిరెద్దుకు.. జిల్లా కలెక్టర్ దంపతులు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు సమర్పించి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి గంగిరెద్దుల యజమానికి సంక్రాంతి కానుకలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సంక్రాంతి పండుగ మన,సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చే ఈ పండుగలో గంగిరెద్దులు, వాటి యజమానులు కూడ కీలక పాత్ర పోషిస్తున్నారు.వారిని గౌరవించడం మనందరి బాధ్యత." అని అన్నారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు.సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి,అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు.ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి,సిరుల పంటలు పండాలని, ప్రజలంతా ఆయురా రోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# డెంటల్ క్లినిక్‌ను ప్రారంభం

-నాణ్యమైన వైద్యం అందించాలి -డాక్టర్లు ప్రజల మన్ననలు పొందాలి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



**రాయచోటి,జనవరి15(ఆంధ్రపత్రిక) :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. డాక్టర్ పగడాల విష్ణువర్ధన్ ఆహ్వానం మేరకు రాయచోటి పట్టణంలోని కంసలవీధి సర్కిల్ పక్కన నూతనంగా నిర్మించిన విష్ణు డెంటల్ క్లినిక్ ను బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని కంసలవీధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా విష్ణు డెంటల్ క్లిక్ ను ప్రారంభించడం ఎంతో శుభప్రదమన్నారు. రాబోయే రోజులలో ఈ క్లినిక్ దినదినా భివృద్ధి చెంది, మరింత అభివృద్ధి చెందుతూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విష్ణు డెంటల్ క్లినిక్ నిర్వాహకులు ఆసుపత్రి ప్రారంభానికి ముందే గజమా లతో ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, అబ్బవరం మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు, పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి కుప్పలను తొలగించి ప్రమాదాలను నివారించాలి



**కొండాపురం, జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** కొండా పురం మండలం బ్రాహ్మణపల్లె వద్ద రోడ్డుకు అడ్డంగా వేసిన మట్టి కుప్పలను తొలగించి ప్రమాదాలను నివారించాలని మండల సిపిఐ కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటియుసీ నాయకులు వెంకటరమణ, సుబ్బారావు డిమాండ్ చేశారు. ప్రమాద స్థలాలను గుర్తించి మట్టి కుప్పలు అడ్డు వేయడం వల్ల నాలుగు రోజులుగా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని, మట్టి కుప్పలను తొలగించి ప్రమాదాలను నివారించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు.

# రాయచోటి లో దొంగలు బాబోయ్.. దొంగలు! ఒకే రోజు వరుస దొంగతనాలు



**రాయచోటి, జనవరి 15 (ఆంధ్రపత్రిక):** అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయచోటి పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం దగ్గరలో ఉన్న రాజీవ్ స్వగృహం నందు ఒకే రోజు వరుస దొంగతనాలు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినది.రాజీవ్ స్వగృహం నందుగల ఓ ఇంటి యజమాని తమ బంధువుల ఇంటికి వెళ్లి ఈరోజు ఉదయం తమ ఇంటికి చేరుకోగా తన ఇంటిలో దొంగతనం జరిగిందని గుర్తించిన ఇంటి యజమాని రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న సీఐ చంద్రశేఖర్ వెంటనే ఎస్సై నరసింహ రెడ్డి,మహమ్మద్ జహీర్ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీంను రంగంలోకి దించారు. వరుస దొంగతనాలు జరిగిన సమాచారాన్ని అందుకున్న డి.ఎస్.పి కృష్ణమోహన్ సంఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును సీఐ చంద్రశేఖర్,ఎస్సైలను అడిగి తెలుసుకుని విచారణను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ దొంగతనం జరిగిన ఇంటిలో రెండు తులాల బంగారం, 10 తులాల వెండి మరియు 20 వేల రూపాయల నగదును దొంగలు దోచుకెళ్ళినట్లు ఇంటి యజమాని ఫిర్యాదు చేశారని తెలిపారు.

# 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

**వాషింగ్టన్,జనవరి 15 :** అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయను న్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరపున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కన పెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

# ఇండియా కూటమిలో లుకలుకలు

**న్యూఢిల్లీ,జనవరి 15 :** దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభే దాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకు న్నామని.. అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ దిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తృణ మూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# కేరళ విపత్తు..

(మొదటిపేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్‌ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

# ఎపిలో కాంగ్రెస్ బలపడాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు.

# సత్యసాయి జిల్లాలో అమానుషం

(మొదటిపేజీ తరువాయి)

అనుమానంతో పలువురు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. బాధితురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు న మోదు చేశారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# తప్పుడు వ్యాఖ్యలు మానుకోండి

**న్యూఢిల్లీ,జనవరి 15 :** అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపనను స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ఇవాళ ఢిల్లీలో ఇందిరా గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయన్నారు. మరో దేశం అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని ఆరోపించారు. ఆ కేసులో భగవత్‌ను విచారించేవారన్నారు. శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కి మంగళ వారం ఇండోర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ దేవి అహల్య అవార్డును భగవత్ అందజేశారు. ఆ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ.. అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ట దినోత్సవాన్ని.. ని జమైన స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. భారత దేశం పలు శతాబ్ధాల పాటు శత్రు దాడులతో సతమతం అయ్యిందన్నారు. బ్రిటీష్ పాలకుల నుంచి 1947, ఆగస్టు 15వ తేదీన భాతర్‌కు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని భగవత్ తెలిపారు. ఆ తర్వాత రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. కానీ ఆ రాజ్యాంగం ఆ నాటి స్ఫూర్తికి తగినట్లు లేదన్నారు. అయితే భగవత్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ విమర్శించారు. భారత స్వాతంత్రోద్యమం గురించి ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మాట్లాడుతున్నారు. కానీ ఆయన ఇం డోర్‌లో మాట్లాడిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తుందన్నారు. రాజ్యాంగం చెల్లదు అన్నట్లు ఆయన మాట్లాడుతున్నారని విమర్శించారు. పబ్లిక్‌గా.. ధైర్యంగా ఆయన మాట్లాడుతున్నారని, మరో దేశంలో అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని రాహుల్ పేర్కొన్నారు. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం రాలేదనడం ప్రతి భారతీయుడికి అవమానమే అన్నారు.

# హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోసేందుకు నిరాకరణ

## పోల్ ఎక్కి కరెంట్ కట్ చేసిన విద్యుత్ లైన్‌మెన్

**న్యూఢిల్లీ,జనవరి 15 :** దిల్లీలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లే కపోతే పెట్రోల్ పోయొద్దనే నియమాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విభాగంలో లైన్‌మెన్‌గా విధులు ని ర్వర్తిస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చాడు. అతడు హెల్మెట్ ధరించకపోవడంతో ఇంధనం నింపడానికి అక్కడి సిబ్బంది అంగీకరించలేదు. దాంతో అతడు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. హెల్మెట్ లేకపోతే ఎవరికీ ఇంధనం ఇవ్వకూ డదని జిల్లా మేజిస్ట్రేట్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెప్పినా పట్టించుకోలేదు. ఆగ్రహంతో ఊగిపోతూ ఫ్యూయల్ పంప్‌నకు కరెంట్ సరఫరా అయ్యే స్తంభంపైకి ఎక్కి.. విద్యుత్ సరఫరాను ఆపేసి వెళ్లిపోయాడు.

# నౌకాదళం బలోపేతానికి మరో అడుగు

(మొదటిపేజీ తరువాయి)



బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఐఎన్‌ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం. ఐఎన్‌ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

- పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు
- ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్,జనవరి15 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు.మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. తాగునీరు, ఆహారం, వసతి వంటి కనీస సౌకర్యాల కోసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

## కేజ్రీవాల్ ఈడి విచారణకు కేంద్రం అనుమతి

**న్యూఢిల్లీ,జనవరి 15 :** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతు న్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది.అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇఆ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

**న్యూఢిల్లీ,జనవరి 15 :** తెలంగాణ, ఆంధప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహర నాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

# మటన్,చికెన్ ధరలకు రెక్కలు..!

(మొదటిపేజీ తరువాయి)

**అమరావతి,జనవరి 15 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదల య్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడా లని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజ లు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసు కున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్, మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారు జాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు పిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళ్లు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. కేజీ రూ. 900 చెబు తున్నా కొనుగోళు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతు న్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సంద ర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొర కడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతు న్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనం దంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. మరోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరు తున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి.

# గులాబీ పార్టీపై రేవంత్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జనవరి 15 :** బీఆర్‌ఎస్ కాదని, అది బీఆర్‌ఎస్‌ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్‌ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్‌ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పిం చిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు.

# ఎపిని భయపెడుతున్న బంగాళాఖాతం..

(మొదటిపేజీ తరువాయి)

ఆవర్తనం ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాలలో చలి తీవ్రత కొనసాగుతుందని చెబుతున్నారు. ఏపీలోని ఈ జిల్లాలకు వర్ష సూచన ముఖ్యంగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, నెల్లూరు, అన్న మయ్య జిల్లాలలో ఇప్పటికే ఒక మోస్తరు వర్షాలు కురవగా, నేడు కూడా ఈ జిల్లాలలో విస్తారంగా వర్షాలు పడే అవ కాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక బంగాళాఖాతంలోని తాజా పరిస్థితి నేపథ్యంలో రాగల రెండు రోజుల వరకు వాతావరణ సూచనలను వాతావరణ కేంద్రం జారీ చేసింది. రాయలసీమలో వర్షాలకు ఛాన్స్ ఉత్తర కోస్తాలోను, యానం లోను ఈరోజు, రేపు పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పా రు. ఇటు రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు మెరుపులతో కూ డిన జల్లులు కూడా ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రేపు గురువారం నాడు వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో వర్షాలు ఇక దక్షిణ కోస్తాలో నేటి నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వ ర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలా ఉంటే నిన్న రాయలసీమలో వర్షాలు కురవడంతో కొద్దిగా పూతకు వచ్చిన మామిడి తోటలు దెబ్బతిన్నాయి.ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 డిగ్రీల ఉష్ణోగ్రత పగటివేళ ఉంటున్నట్లుగా తెలిపారు. చలికాలంలో వర్షాలతో హడలెత్తిస్తున్న బంగాళాఖాతం రాత్రివేళ 21 డిగ్రీల సెల్సియస్ ఉంటుందని పేర్కొన్నారు. బ ంగాళాఖాతంలో తాజా పరిస్థితి నేపథ్యంలో గంటకు 35 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రయాణాలు చేసేవారు చలిగాలులకు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బం గాళాఖాతం చలికాలంలో కూడా వర్షాలతో హడలెత్తిస్తోంది.ఇక ఒకవైపు కేరళ, తమిళనాడు రాష్ట్రాలను కల్లకడల్ ముప్పు పొంచి ఉందని నేడు రాత్రి సముద్రంలో అలలు ఎగసిపడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

# బాబుకు సుప్రీంలో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడించారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఈరోజు ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా.. దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు సంబంధం ఏంటి... మీరెందుకు ఇందులో జోక్యం



చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా.. ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు. ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.







## తిరుమలలో ఘనంగా
# పార్వేట ఉత్సవం

తిరుమల, జనవరి, 15, (ఆంధ్రపత్రిక) ; తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవము బుధవారం ఘనంగా జరిగింది బుధవారం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీ కృష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపము నందు పుణ్యాహము, ఆరాధన, నివేదనము జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదారులైన తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి.శ్రీ కృష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు.అంతకు ముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామివారి సంకీర్తనలు ఆలంపించారు.తరువాత శ్రీ మలయప్ప స్వామివారి తరపున కొందరు అర్చకులు ముందునకు కొంత దూరము పరుగెత్తి మూడుసార్లు ఈటెను విసరడం జరిగింది.ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవము ఘనంగా ముగిసింది.ఈ ఉత్సవంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీఓ లోకనాథం, ముఖ్య అర్చకులు కిరణ్ స్వామి, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు బాలసుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టు పూర్తి

### ఒంగోలు విమానాశ్రయం ఏర్పాటుపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట



**ఒంగోలు, జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** వుండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదక పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి మరియు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి ఒంగోలులో విమానాశ్రయం నిర్మాణం, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి మరియు మార్కాపురం మెడికల్ కాలేజి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరినారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, సదరు పనులు పూర్తి చేయుటకు తప్పక చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# తిరుమల శ్రీవారికి గోదా మాలలు







తిరుమల, జనవరి 15, (ఆంధ్రపత్రిక) ; శ్రీవారికి మహా భక్తురాలైన (ఆండాళ్ అమ్మవారు) శ్రీ గోదాదేవి పరిణయోత్సవం పురస్కరించుకొని గోదామాలాలు శ్రీవారి మూలవిరాట్‌కు బుధవారం ఉదయం అలంకరించారు.తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని ఆండాళ్ శ్రీ గోదాదేవి చెంత నుండి శ్రీవారికి ప్రత్యేక మాలలు కానుకగా అందాయి. గోదాదేవిమాలాలు తిరుపతి నుండి తిరుమల పెద్ద జియర్‌స్వామివారి మఠానికి బుధవారం ఉదయం చేరుకున్నాయి. అనంతరం పెద్ద జియ్యార్ మఠం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి మూలవిరాట్టుకు అలంకరించారు.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జియర్‌స్వామి, చిన్న జియర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, గోవిందరాజ స్వామి ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంత్రి సవితమ్మ
# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**అంతపురం,సత్యసాయి, జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్యంగా ప్రాతనిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు అనేక కార్య క్రమాలు నిర్వహిస్తూ, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి సవితమ్మ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సవితమ్మ ప్రధాన అభిమానులు మహేష్, మల్ రాయుడు , వడ్డే వినయ్ కుమార్, కిషోర్ తదితరులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ప్రతీ సంవత్సరం కనుమ నాడు జరిగే ప్రబల తీర్థం అనేది 400 ఏళ్ల నాటి ప్రాచీనమైన పండుగ ముఖ్యంగా జగ్గన్న తోటలో జరిగే ప్రభల తీర్థం వీక్షించడానికి కొన్ని లక్షల మంది ప్రజలు అనేక జిల్లాల నుండి వస్తుంటారు . ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు అమలాపురం ఎంపీ గంటి హరీష్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మరియు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ చైర్పర్సన్ శ్రీమతి తేజస్వి పొడపాటి హాజరవ్వడం జరిగింది. దీనిని రాష్ట్ర పండుగగా మార్చడానికి తగిన ప్రయత్నాలు చేయమని వినతిపత్రాన్ని ఉత్సవ కమిటీ తేజస్వికి అందించడం జరిగింది. ఇటువంటి వేడుకలు కచ్చితంగా రాష్ట్రానికి చాలా ముఖ్యమైనవని వాటిని గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అదేవిధంగా సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ వద్దకు ఈ వినతిని తీసుకువెళ్లి రాష్ట్ర పండుగ మార్చేందుకు కృషి చేస్తానని తేజస్వి తెలియజేయడం జరిగింది





బుధవారం కనుమ పండుగ సందర్భంగా విజయవాడ సమీపంలో కోడిపందాలు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్. విజయభాస్కర్



# ఎస్..ఎస్.ఆర్. ప్రాణ దాత డాక్టర్ వంశీకి సత్కారం



**హైదరాబాదు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** అదొక విపత్తకర సమయం "కరోనా" కబళిస్తున్న సెకండ్ వేవ్ !...ఆసుపత్రులలో చేరిన వారు ప్రాణాలతో బయట పడి ఇంటికి చేరగలమని గ్యారంటీ లేని రోజులవి. శవాలు కూడా చూసేందుకు ధైరం చేయని కుటుంబ సభ్యులు, ఆసుపత్రుల సిబ్బంది శవాలను ఏమి చేశారో తెలియని రోజులవి ! అదే సమయంలో సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు హైదరాబాదు నగరంలోని బాచ్ పల్లి ఎస్.ఎల్. జి. ఆసుపత్రిలో చేరి 45 రోజులుగా ఆక్సిజన్ పై ఉండి ఎప్పుడు ఆఖరి శ్వాస వదులుతారోనని భయంతో ఎదురుచూస్తున్న బంధువులు, ఎస్.ఎస్.ఆర్. శ్రేయోభిలాషులు గంభీర వదనంతో కనపడని దుఃఖంతో "హి ఈజ్ నో మోర్" అని డాక్టర్లు చెప్పే మాటకు నిట్టూర్పులతో ఎదురు చూస్తున్న రోజులవి. ఆ సమయంలో డాక్టర్ వంశీ కృష్ణ ప్రత్యేక శ్రద్ధతో వైద్య బృందానికి తగు సూచను ఇచ్చి పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులును ప్రాణాలతో బయటకు తీసుకుని వచ్చిన రోజు అది. ! ఇక విషయానికి వస్తే ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ను నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మొదటి సారి డాక్టర్ వంశీ కృష్ణ చూశారు. వీరిద్దరి పరిచయం కేవలం ఒక రోజే. బాచ్ పల్లి ఎస్.ఎల్. జి. ఆసుపత్రిలో ప్రత్యేకంగా కరోనా కేసులు చూస్తున్న డాక్టర్ వంశీ కృష్ణ ఒక వార్డ్ లోకి వచ్చారు. ఒక్కసారి ఆయన తుళ్ళిపడ్డారు. తాను ఒక్క రోజు పరిచయం వున్న వారు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు అని గుర్తించారు. ఒక్కరోజు పరిచయం వున్న తాను ఆయనలో వున్న మంచితనం గుర్తించారు. అదే సమయంలో ఎస్.ఎస్.ఆర్. కుటుంబ సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణతో మాట్లాడారు. ఇంకోముంది ఆయన ఎస్.ఎస్.ఆర్. గారిని ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని ధృడ సంకల్పం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో వున్న పలువురు రాజకీయ ప్రముఖులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. తన మరణం ధృవపరచుకున్న ఎస్.ఎస్.ఆర్. మాట్లాడలేని స్థితిలో తన కుటుంబ సభ్యులకు సైగల ద్వారా ధైర్యంగా తాను అంతిమ ప్రయాణానికి శిద్దంగా వున్నానని, తన గురించి విచారించవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే ఎస్.ఎస్.ఆర్. శవం బయటకు వస్తుందని అనుకుంటున్న వారు ఒక్కసారి నిర్ఘాంతపడ్డారు ! ఆయన ప్రాణాలతో బయటకు రావడం చూసి "డాక్టర్ల బృందం వాట్ ఏ వండర్ " ఇట్ ఈజ్ ఎ మిరాకిల్ " అని నిట్టూర్చారు. అయితే ఎస్.ఎస్.ఆర్. కోరిక మేరకు ఆయన్ని 108 వాహనం లో ఎక్కించకుండా ఆయన కుటుంబ సభ్యులు ఇంటికి చేర్చారు. మరో రెండు నెలల వైద్య చికిత్సా ఇంటి వద్ద తీసుకున్న ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు మృత్యుంజయుడు అయినాడు.

డాక్టర్ వంశీ కృష్ణ గారిని సత్కరించిన ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు బుధవారం 15 వ తేదీన నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి వచ్చిన తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీ కృష్ణ ను ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. డాక్టర్లు వంశీకృష్ణ గారిని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజలకు ప్రాణాలు పూసే డాక్టర్ల సేవ విలువకట్టలేమని డాక్టర్ వంశీ కృష్ణ గారి సేవలను ఎస్.ఎస్.ఆర్. కొనియాడారు. ప్రస్తుతం ఆయన బెంగుళూరులో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ తనకు ఎస్.ఎస్.ఆర్. ఎవరో తెలియదని, కానీ ఆయనతో ఒక్కరోజు పరిచయం నన్ను కట్టిపడవేసిందని ఆయన్ను ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు చెప్పారు. ఒక్కరోజు పరిచయంతోనే ఎస్.ఎస్.ఆర్.మంచితనం తాను గుర్తించామన్నారు. తాము వైద్యం చేస్తున్న పేషెంట్లు ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరాలని కోరుకుంటామని, అలాగే ఎస్.ఎస్.ఆర్. గారిని కూడా ట్రీట్ చేశామని, ఆయన గురించి పలువురు ప్రముఖులు చేస్తున్న ఫోన్ కాల్స్ ద్వారా ఎస్.ఎస్.ఆర్. అంటే ఎవరో తెలుసుకున్నామని ఈ సందర్భంగా వంశీ కృష్ణ వెల్లడించారు. తాను చేసిన చిన్న సహాయం కూడా మరవని ఆయన ఈరోజు అవకాశం తీసుకుని తనను ఘనంగా సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ వంశీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరి కూడా పాల్గొన్నారు

## ఎస్.ఎస్.ఆర్. చేస్తున్న కృషి నేటి సమాజానికి ఆదర్శం
# అభినందనీయం !



**హైదరాబాదు జనవరి 15 (ఆంధ్రపత్రిక) :** కొద్దికాలంలోనే సీనియర్ పాత్రికేయులు ఆధ్యాత్మిక సేవకులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చేస్తూన్న కృషి అభినందనీయమని హైదరాబాదు సినీ నిర్మాత ముప్పు భిక్షపతి చెప్పారు. బుధవారం కనుమ పండుగ సందర్భంగా ఆయన హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు గారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వరకు సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు వివిధ రంగాలలో చేసిన కృషిని తెలుసుకున్నానని, "ఎస్. ఎస్. ఆర్" " బయోగ్రఫీ" ద్వారా ఆయన పాత్రికేయుడిగా, ఆధ్యాత్మిక సేవకులుగా, సామాజిక సేవకులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐ . ఏ.ఎస్., ఐ.పీ.ఎస్., ఉన్నతాధి,కారులు, న్యాయవాదులు, డాక్టర్లు, వివిధ వర్గాల పేద ప్రజలకు ఆయన చేసిన కృషి పట్ల తాను అస్కర్థితులైనానని అధికారులు, అనధికారులు తదితరులతో మమేకమై పనిచేసిన ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు గారి సేవా స్ఫూర్తి నేటి సమాజంలో వున్న వారికి ఆదర్శమని సినీ నిర్మాత ముప్పు భిక్షపతి కొనియాడారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com